# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి:13 సంచిక:189 ఖమ్మం 18-4-2026 ,శనివారం పేజీలు: 8 వెల: 1.00


## ప్రజల దాహార్తి తీర్చేందుకే చలివేంద్రాలు

-- కుభీర్ వేసవికాలం దృష్టిలో ఉంచుకొని ప్రజలకు నీటి సమస్య ఏర్పడకుండా ఉండేందుకు గ్రామంలో చలివేంద్ర కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని స్థానిక సర్పంచ్ కందరు సాయినాథ్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన కుబీర్ లోని బస్టాండ్ సమీపంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్ర కేంద్రాన్ని మండల ఎంపీడీవో స్థానిక సర్పంచ్ చేతుల మీదుగా ప్రారంభించారు.




## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్.. 2 శాతం డీఏ పెంపునకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17: లక్షలాది మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు మోదీ ప్రభుత్వం తీపి కబురు అందించింది. డియర్‌నెస్ అలవెన్స్ ను 2 శాతం పెంచుతూ కేంద్ర కేబినెట్ శనివారం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఈ మేరకు ఆమోద ముద్ర వేశారు.

తాజా పెంపుతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏ ప్రస్తుతం ఉన్న 58 శాతం నుంచి 60 శాతానికి పెరిగింది. పెరిగిన ద్రవ్యోల్బణం, నిత్యావసర వస్తువుల ధరల దృష్ట్యా ఉద్యోగుల కొనుగోలు శక్తిని కాపాడేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

ముఖ్యాంశాలు:

అమలు తేదీ: ఈ పెంపు జనవరి 1, 2026 నుంచి అమలులోకి వస్తుంది.

బకాయిలు: జనవరి నుంచి మార్చి వరకు ఉన్న మూడు నెలల డీఏ బకాయిలను ఉద్యోగులు త్వరలోనే అందుకోనున్నారు.

లబ్ధిదారులు: దీనివల్ల సుమారు 49 లక్షల మంది ఉద్యోగులు, 68 లక్షల మంది పెన్షనర్లు ప్రయోజనం పొందనున్నారు.

సాధారణంగా డీఏ పెంపు ప్రకటన మార్చి నెలలో, హోలీ పండుగ సమయానికే వెలువడాల్సి ఉంది. అయితే, కొన్ని పరిపాలనాపరమైన కారణాల వల్ల ఈసారి ఏప్రిల్ వరకు నిరీక్షించాల్సి వచ్చింది. ఏది ఏమైనప్పటికీ, జనవరి 1 నుంచే ఇది వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేయడంతో ఉద్యోగుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

## మహిళా బిల్లుపై ప్రధాని మోదీకి నిజాయతీ లేదు: రేవంత్ రెడ్డి



దిల్లీ: మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చారని కేంద్ర ప్రభుత్వంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. మహిళా బిల్లు వీగిపోవడంతో ప్రతిపక్షాలపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ చాలా చేసిందని పేర్కొన్నారు. "మహిళా బిల్లు వీగిపోవడం.. భాజపా విధానాల ఓటమిగా భావించాలి. ఈ బిల్లుపై ప్రధాని మోదీకి నిజాయతీ లేదు. నిజాయతీగా మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువస్తే.. పార్లమెంట్‌లో అందరూ మద్దతు తెలిపేవారు. మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చి దక్షిణాదికి అన్యాయం చేయాలని చూశారు. ప్రధాని మోదీ.. ఉత్తర, దక్షిణ భారత్ మధ్య అంతరాలు సృష్టించే విధానాన్ని విరమించుకోవాలి""మహిళా రిజర్వేషన్ల బిల్లుపై మాకు చిత్తశుద్ధి ఉంది. 2023 నాటి మహిళా బిల్లును పార్లమెంట్‌లో పెట్టాలి. ఆ బిల్లు పెడితే మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. ఇందులోనూ ఎస్సీ, ఎస్టీ ఓబీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి. మహిళా రిజర్వేషన్ల బిల్లు విషయంలో రాజకీయం చేయాల్సిన అవసరం లేదు" అని సీఎం రేవంత్ అన్నారు.

## ట్రంప్ చెబితే మోదీ జంప్ చేస్తారు.. రాహుల్ ఆరోపణ

రాణిపేట్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర ఆరోపణలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'కంట్రోల్'లో మోదీ ఉన్నారని ఆరోపించారు. మోదీ తన రాజకీయ అధికారంతో తమిళనాడును తన కంట్రోల్‌లో ఉంచుకునేందుకు అన్నాడీఎంకేను అధికారంలోకి తీసుకురావాలని చూస్తున్నారని అన్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాణిపేట్‌లో జరిగిన ర్యాలీలో రాహుల్ గాంధీ శనివారంనాడు పాల్గొన్నారు.



నియోజకవర్గాల పునర్విభజన బిల్లుపై పార్లమెంటులో చర్చ సందర్భంగా మోదీ వ్యవహార శైలిపై రాహుల్ మాట్లాడుతూ 'నిన్న పార్లమెంటులో ప్రధానమంత్రి ముఖంలో ఎక్కడా ధీమా కనిపించలేదు. విపక్షాలను కూడా ఎదుర్కోలేకపోయారు. ఒక పక్కకు తిరిగి కూర్చున్నారు. అమెరికా కంట్రోల్‌లో ఆయన ఉండటమే అందుకు కారణం' అని అన్నారు.

అంతర్జాతీయ ఒప్పందాల ద్వారా మోదీ దేశ ప్రయోజనాల విషయంలో రాజీపడ్డారని రాహుల్ ఆరోపించారు. మన రైతులు, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను అమ్మకానికి పెట్టడంతో పాటు ఇంధన రంగం, మన డాటా విషయంలో రాజీ పడ్డారని అన్నారు. ట్రంప్ చెబితే మోదీ జంప్ చేస్తారని, కూర్చోమంటే కూర్చుంటారని విమర్శలు గుప్పించారు. ఎప్‌స్టీన్ ఫైల్స్, మోదీ ఆర్థిక లావాదేవీలు, అదానీతో సంబంధాల గురించి ట్రంప్‌కు తెలియడమే ఇందుకు కారణమని అన్నారు. ట్రంప్‌ను మోదీ కంట్రోల్ చేస్తున్నట్టే మోదీ సైతం తమిళనాడు సీఎంను తన కంట్రోల్‌లో పెట్టుకోవాలని అనుకుంటున్నట్టు రాహుల్ పేర్కొన్నారు. ఆ కారణంగానే తమిళనాడులో అన్నాడీఎంకే అధికారంలోకి రావాలని మోదీ కోరుకుంటున్నట్టు చెప్పారు.

## ధరణి సమస్యలు భూ-భారతితో పరిష్కారం: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చిట్‌చాట్‌లో పలు కీలక అంశాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భూముల ధరల పెంపు, రిజిస్ట్రేషన్ విధానంలో మార్పులు, రెవెన్యూ పాలసీ వంటి విషయాలపై స్పష్టత ఇచ్చారు. మంత్రి మాట్లాడుతూ, త్వరలోనే భూముల మార్కెట్ విలువలను పెంచేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు ల్యాండ్ వ్యాల్యూ పెంపు జరగలేదని, త్వరలో ఈ విషయంలో నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు.



ధరణి పోర్టల్‌కు సంబంధించిన సమస్యలను 'భూ-భారతి' ద్వారా పరిష్కరించనున్నట్లు వెల్లడించారు. భూముల రిజిస్ట్రేషన్‌ను మ్యాప్‌తో అనుసంధానం చేస్తూ ఈ నెల 20వ తేదీ నుంచి కొత్త విధానం ప్రారంభమవుతుందని చెప్పారు. మ్యాప్‌తో కూడిన తొలి రిజిస్ట్రేషన్ పాలేరు ప్రాంతంలో ప్రారంభం కానుందని తెలిపారు. రెవెన్యూ శాఖలో కొత్త పాలసీ తీసుకురావడానికి కసరత్తు జరుగుతోందని, త్వరలోనే దీనిపై పూర్తి వివరాలు వెల్లడిస్తామని మంత్రి చెప్పారు. అలాగే కేబినెట్ విస్తరణపై చర్చ జరుగుతోందని, అది విడతల వారీగా జరిగే అవకాశం ఉందని తెలిపారు. నామినేటెడ్ పోస్టుల భర్తీ కూడా త్వరలోనే చేపడతామని పేర్కొన్నారు.

### సమ్మర్ తర్వాత ఎన్నికలు

సమ్మర్ తర్వాత జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు జరిగే అవకాశముందని ఆయన తెలిపారు. అసైన్డ్ భూములపై వచ్చిన ఫిర్యాదులను త్వరలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇప్పటికే నాలుగు రకాల ఫిర్యాదులను గుర్తించి వాటి పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు ఇచ్చామని వెల్లడించారు. ఏ శాఖ ఎవరికీ శాశ్వతం కాదని, శాఖలపై ఆశలు పెట్టుకోవడం సహజమని మంత్రి వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో తనపై ప్రతిపక్షం విమర్శలు చేసినప్పుడు ఇతర మంత్రులు తనకు మద్దతుగా నిలిచారని తెలిపారు. ప్రతిపక్షం ట్రాప్‌లో పడకుండా ఓపికగా సమాధానాలు ఇచ్చానని అన్నారు. ఇక బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలపై లిస్ట్ తయారు అవుతోందని, సరైన సమయంలో అన్ని విషయాలు బయటకు వస్తాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

### ఎయిర్‌పోర్ట్ అభివృద్ధి సమీక్ష

ఇదిలా ఉండగా, తెలంగాణలో ఎయిర్‌పోర్ట్ అభివృద్ధి పనులపై రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్, ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో విమానాశ్రయాల ఏర్పాటుకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ విమానాశ్రయం అభివృద్ధి కోసం ఇప్పటికే 953 ఎకరాల భూసేకరణ పూర్తి అయినట్లు తెలిపారు. త్వరలోనే ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన జరగనున్నట్లు వెల్లడించారు. ఆదిలాబాద్‌లో విమానాశ్రయ అభివృద్ధి పనులను డిఫెన్స్, సివిల్ ఏవియేషన్ విభాగాలు సంయుక్తంగా చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. దీనికి సంబంధించి తక్షణమే మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుకు ఉన్న అవకాశాలపై సమగ్ర అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని అవసరమైన సాంకేతిక అనుమతులు, మౌలిక వసతుల ఏర్పాటును త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ఉత్తర తెలంగాణలో రవాణా సౌకర్యాలను మరింత అభివృద్ధి చేసి, రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## బయటకు వస్తే పులి సంగతి చెబుతాం.. కేసీఆర్‌పై మహేశ్ గౌడ్ సెటైర్లు



హైదరాబాద్, ఏప్రిల్ 18 బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ జగిత్యాలలో పాల్గొననున్న మీటింగ్‌పై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మర్శలు చేశారు. బయటకు వస్తే పులి సంగతి చెబుతామని హెచ్చరించారు. పులి ఎన్ని మేకలు తిన్నదో చెబుతామని.. పులి ఎన్ని ఆవులను మింగిందో చెబుతామని పేర్కొన్నారు. పులి ఆసరా తీసుకొని ఎన్ని పిల్లులు లాభపడ్డాయో బయటపెడుతామని వార్నింగ్ ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టులో పులి ఏం చేసిందో ప్రజలకు వివరిస్తామని పేర్కొన్నారు. ఈ నెల 20వ తేదీన అన్ని విషయాలు బయటపెడతామని హెచ్చరించారు. ఈరోజు (శనివారం) గాంధీభవన్‌లో మహేశ్ గౌడ్ మీడియాతో మాట్లాడారు.

స్వాతంత్ర్య పోరాటంలో బీజేపీ పాత్రనే లేదని మహేశ్ గౌడ్ విమర్శలు చేశారు. బీజేపీ ఎంపీలు యాక్సిడెంటల్ లీడర్స్ అని ఆక్షేపించారు. మతాల మధ్య చిచ్చు, కులాల మధ్య చిచ్చు పెట్టడం తప్పా బీజేపీ ఎంపీలకు ఏం తెలియదని సెటైర్లు గుప్పించారు. కర్ణాటక ఎంపీ తెలంగాణను కించపరిస్తే రాష్ట్ర బీజేపీ ఎంపీలు నిద్రపోయారా..? అని ధ్వజమెత్తారు. నలభై ఏళ్లలో కిషన్‌రెడ్డి ఒక్క బీసీ నాయకుడినైనా తయారు చేశారా..? అని ప్రశ్నించారు.

మహిళా సాధికారతపై కాంగ్రెస్, బీజేపీకి చాలా తేడా ఉంది..

మహిళా సాధికారతపై కాంగ్రెస్, బీజేపీకి చాలా తేడా ఉందని మహేశ్ కుమార్ గౌడ్ ప్రస్తావించారు. తొలి మహిళా ప్రధాని, రాష్ట్రపతిని చేసింది కాంగ్రెస్ అని చెప్పుకొచ్చారు. సోమవారం మహిళా బిల్లును పార్లమెంట్‌లో పెట్టాలని.. కానీ ఈ బిల్లు ముసుగులో మోదీ ప్రభుత్వం డీ లిమిటేషన్ చేయాలనే ప్రయత్నం చేసిందని ఆగ్రహించారు. అక్రమంగా బిల్లును పాస్ చేయాలని కుట్ర చేశారని ఆరోపించారు. ఈ బిల్లు వీగిపోవడం ప్రధానమంత్రి నరేంద్రమోదీకి చెంపపెట్టు లాంటిదని విమర్శించారు. అహంకారంతో ఉంటామంటే నిన్నటిలా జరుగుతుందని అన్నారు. ఉత్తర భారతదేశానికి ఎక్కువ సీట్లు ఇచ్చే ప్రయత్నాన్ని ప్రతిపక్షాలు అడ్డుకున్నాయని చెప్పుకొచ్చారు. బీజేపీ నియంతృత్వ పోకడకు చెక్ పడిందన్నారు. ఈ బిల్లు వీగిపోవాలనే డీ లిమిటేషన్‌తో ముడిపెట్టారని తెలిపారు. తెలంగాణలో రెడ్డి ముఖ్యమంత్రి బీసీ కుల గణన చేశారని పేర్కొన్నారు.

భారతశక్తి

# కార్పొరేట్ ప్రపంచంలో భద్రతా లోపాలు..

ప్రస్తుతం ఐదు రాష్ట్రాల ఎన్నికలు జరుగుతున్నాయి.. ఐపీఎల్ సీజన్ జరుగుతోంది.. గల్ఫ్ శాంతి చర్చలు చర్చనీయాంశంగా మారాయి. నాసిక్‌లోని టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్(టీసీఎస్)లో సహోద్యోగులు తమను బెదిరించి, లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఎనిమిది మంది మహిళలు ఆరోపించారు.నిందితులపై వివిధ సెక్షన్ల కింద పోలీసులు కేసులు నమోదుచేశారు. ఈ వ్యవహారంలో ఇప్పటివరకు 9 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. నిందితుల్లో టీసీఎస్‌లో పనిచేసే హెచ్ఆర్ ఉద్యోగులు, డెలివరీ పార్ట్‌నర్లు, ఇతర ఉద్యోగులు ఉన్నారు.బలవంతం చేయడం, లైంగిక వేధింపులు, పెళ్లి పేరుతో మోసం చేయడం, మతపరమైన మనోభావాలను దెబ్బతీయడం వంటి అనేక ఆరోపణలను బాధితులు చేశారు.ఈ కేసులో ఒక మహిళతో సహా మొత్తం ఏడుగురిని అరెస్టు చేశారు, మరో నిందితురాలు పరారీలో ఉన్నారు. అరెస్టు అయిన ఉద్యోగులను కంపెనీ సస్పెండ్ చేసింది. తనిఖీల్లో సహకరిస్తున్నామని కంపెనీ ఒక ప్రకటనలో పేర్కొంది.ఈ కేసులో నమోదైన మొదటి ఎఫ్ఐఆర్‌లో బాధితురాలు తీవ్ర ఆరోపణలు చేశారు. బాధితురాలికి 2022లో నిందితుడితో పరిచయం ఏర్పడింది. నిందితుడు ఆమె స్నేహితుడే. ఇద్దరూ ఒకే కాలేజీలో చదువుకున్నారు, తరచుగా కలుస్తుండేవారు. తాను పనిచేస్తున్న కంపెనీలోనే ఆమెకు ఉద్యోగం ఇప్పిస్తానని నిందితుడు హామీ ఇచ్చారు2022 జులైలో శారీరక సంబంధం కోరుతూ ఆ మహిళపై నిందితుడు ఒత్తిడి తెచ్చారు. అభ్యంతరం తెలపడంతో పెళ్లి ప్రతిపాదన తెచ్చారు. ఆలోచించి తన నిర్ణయం చెబుతానని ఆమె బదులిచ్చారు.అయితే, కాలేజీ అయిపోయిన తర్వాత తరచూ ఆమెను కలవడానికి పిలిచేవారు. డిగ్రీ పూర్తయిన తర్వాత తను పనిచేసే టీసీఎస్ కంపెనీలో ఇంటర్వ్యూకు హాజరు కావాలని నిందితుడు సూచించారు. ఆపై ఆమె కంపెనీలో అసోసియేట్ పోస్టుకు ఎంపికయ్యారు.ఒకే కంపెనీ కావడంతో అక్కడ కూడా వారు తరచుగా కలుస్తూ ఉండేవారు.ఈ కంపెనీలోనే నిందితుడికి పరిచయమున్న ఒక పురుష, ఒక మహిళా ఉద్యోగితో బాధితురాలికి పరిచయం ఏర్పడింది.వీరు నలుగురు తరచూ కలిసి ఉండేవారు. క్యాంటీన్‌కు లేదా బయట తిరగడానికి కలిసి వెళ్లేవారు. ఈ సమయంలో నిందితుడు, మిగిలిన ఇద్దరు కలిసి బాధితురాలితో 'నీ మతం చెడ్డది, మా మతం మంచిది' అని చెబుతుండేవారు. ఆమె మతం గురించి చెడుగా మాట్లాడేవారు.2024 ఆగస్టులో నిందితుడు ఈ బాధితురాలిని ఒక రిసార్ట్‌కు తీసుకువెళ్లి అక్కడ బలవంతంగా శారీరక సంబంధం పెట్టుకున్నారు.ఆ తర్వాత వారిద్దరి సంబంధం గురించి కుటుంబ సభ్యులకు చెబుతానని బెదిరిస్తూ ఆయన కంపెనీ స్నేహితుడు కూడా బాధితురాలిని నుంచి శారీరక సంబంధం కోరారు.ఇద్దరు పురుష స్నేహితులు కలిసి, బాధితురాలి మతం చెడ్డదని, వారి మతాన్ని స్వీకరించాలని చెబుతుండేవారు. దాని వల్ల కలిగే ప్రయోజనాలను వివరించడానికి ప్రయత్నించేవారు. ఈ క్రమంలోనే ఆమెతో సాన్నిహిత్యం పెంచుకోవడానికి కూడా ప్రయత్నిస్తుండేవారు.తర్వాత 2026 ఫిబ్రవరిలో ఒక మహిళ నుంచి బాధితురాలికి ఫోన్ వచ్చింది. ఆ మహిళ నిందితుడి భార్య అని, వారికి ఇద్దరు పిల్లలున్నారని తెలిసింది.దీంతో, "మొదటి భార్య ఉండగా నన్ను ఎందుకు మోసం చేశావు?" అని నిందితుడిని బాధితురాలు ప్రశ్నించారు. దానికి నిందితుడు పొంతనలేని సమాధానాలు ఇచ్చారు. "నీతో పెళ్లికి నాకెప్పుడూ ఆసక్తి లేదు" అన్నారాయన.ఇలా నిందితుడు, ఆయన స్నేహితుడు, మరో మహిళా ఉద్యోగి కలిసి బాధితురాలి మతపరమైన మనోభావాలను కూడా దెబ్బతీశారు.నిందితుడు మొదటి పెళ్లిని దాచిపెట్టి, అబద్ధం చెప్పి, పెళ్లి చేసుకుంటానని మాట ఇచ్చి బాధితురాలితో శారీరక సంబంధం పెట్టుకున్నారు. పదేపదే లైంగిక వేధింపులకు గురిచేశారు.డెలివరీ పార్ట్‌నర్‌గా ఉన్న నిందితురాలిపై వచ్చిన ఆరోపణలను ఆమె తరపు న్యాయవాదులు తోసిపుచ్చారు. వారు స్పందించగానే ఈ కథనాన్ని అప్‌డేట్ చేస్తాం.ఇదే సమయంలో ప్రముఖ ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) నాసిక్ కార్యాలయంలో 2020 నుంచి సాగుతున్న లైంగిక వేధింపులు, బలవంతపు మతమార్పిడి యత్నాలు బయటపడ్డాయి. ఇవి ఇప్పుడు ఐటీ ఉద్యోగాలు చేసే యువతుల తల్లిదండ్రుల్లో గుబులు రేపుతున్నాయి. ఉద్యోగ అవకాశం చూపి యువతులను లొంగదీసుకోవడం, మతపరమైన వేధింపులకు గురిచేయడం, సామూహిక అత్యాచారాలు జరగడం వంటి ఘోరాలు వెలుగుచూశాయి.ముంబై పోలీసులు 40 రోజుల పాటు రహస్య ఆపరేషన్ నిర్వహించి ఈ ఘోరాన్ని బయటపెట్టారు. ఏడెనిమిది మంది మహిళా పోలీసులను సాఫ్ట్‌వేర్ ఉద్యోగులుగా టీసీఎస్‌లో చేర్పించి, హెచ్ఆర్ విభాగంలో పనిచేసే మహిళా ఉద్యోగిని ట్రాప్ చేశారు. వాట్సాప్ గ్రూపులు, మతపరమైన సందేశాలు, బాధితుల వాంగ్మూలాలు ఆధారంగా ఆరుగురు పురుష ఉద్యోగులు, ఒక మహిళా హెచ్ఆర్ అధికారిని అరెస్టు చేశారు. నిందితుల్లో ఆసిఫ్ అన్సారీ, షఫీ షేక్, దానిష్, షారుఖ్ ఖురేషీ, రెజా రహ్మాన్, తౌసీఫ్ అత్తర్ ఉన్నారు. వీరు కలిసి ప్రత్యేక వాట్సాప్ గ్రూప్ నడుపుతూ, హిందూ యువతులను లక్ష్యంగా చేసుకున్నారు. ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి, పెళ్లి చేసుకుంటామని మాటిచ్చి, లైంగికంగా వేధించారు. హిందూ దేవుళ్లపై అసభ్యకరంగా మాట్లాడడం, రంజాన్‌లో రోజా పాటించమని బలవంతం చేయడం, బీఫ్ తినిపించడం వంటి ఘోరాలు జరిగాయి.ఒక హిందూ యువతి ఇంజినీరింగ్ పూర్తి చేసి టీసీఎస్‌లో చేరింది. సీనియర్ ఉద్యోగి ఆమెపై లైంగిక దాడులకు పాల్పడ్డాడు. తర్వాత ఆమెకు మెహరీన్ అనే మహిళ ఫోన్ చేసి, ఆ ఉద్యోగి వివాహితుడని, తాను అతని భార్యనని తెలిపింది. దీంతో బాధితురాలు అతడిని నిలదీయగా, వేధింపులు మొదలయ్యాయి. కంపెనీలోని ఇంటర్నల్ కంప్లైంట్ సిస్టమ్‌లో ఫిర్యాదు చేసినా, ముస్లిం అధికారి 'ఇవన్నీ కామన్' అని తోసిపుచ్చారు. చివరకు పోలీసులను ఆశ్రయించడంతో ఈ ఘోరం బయటపడింది. పోలీసులు ఆపరేషన్ చేయకపోయి ఉంటే, ఆ యువతి ఆక్రందన అరణ్యరోదనగా మిగిలేది. మొత్తం 9 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి.నిందితుల అరెస్టు తర్వాత మూడు రోజులకు టీసీఎస్ ఒక ప్రకటన విడుదల చేసింది. అరెస్టయిన ఉద్యోగులను సస్పెండ్ చేసినట్లు తెలిపింది. కానీ వారి నేరాల గురించి, బాధితులకు జరిగిన అన్యాయం గురించి ఎలాంటి ప్రస్తావన చేయలేదు. ఇకపై ఇలాంటి ఘటనలు జరగకుండా చూస్తామనే హామీ కూడా ఇవ్వలేదు.ఈ ఘటన కార్పొరేట్ ప్రపంచంలోని లోటుపాట్లను బయటపెట్టింది. బాధితురాలు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం ఇందుకు నిదర్శనం. హిందువులను లక్ష్యంగా చేసుకుని చేసిన వేధింపులు మతపరమైన వివక్షకు నిదర్శనం. మతపరమైన ప్రమేయం ఉన్న ఉద్యోగులు కీలక పదవుల్లో ఉంటూ ఇలాంటి చర్యలకు పాల్పడడం ఇప్పుడు చర్చనీయాంశమైంది.ఏటా లక్షల మంది ఇంజినీరింగ్ పూర్తి చేసి, లక్షల వేతనం ఆశతో ఐటీ కంపెనీల్లో చేరుతున్నారు. కానీ టీసీఎస్ ఘటన తల్లిదండ్రుల్లో భయాందోళనలు రేకెత్తిస్తోంది. ఉద్యోగం పేరుతో పిల్లలు నరకం చూస్తుంటే, వారిని ఎలా కాపాడాలనే ప్రశ్న ఉత్పన్నమైంది.ఇలాంటి నేరాల్లో పాల్పడినవారిపై కఠిన చట్టాలు అమలు చేయాలి. కంపెనీల ఇంటర్నల్ కంప్లైంట్ సిస్టమ్‌లకు బయట స్వతంత్ర పర్యవేక్షణ అవసరం. ఉద్యోగ ప్రాంతాల్లో మతపరమైన ప్రస్తావనలు, ప్రచారాలు పూర్తిగా నిషేధించాలి. కంపెనీలు ఉద్యోగుల భద్రతకు బాధ్యత తీసుకోవాలి. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఐటీ, కార్పొరేట్ రంగాల్లో ఉద్యోగుల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక చట్టాలు తీసుకురావాలి. ఉద్యోగం కోసం నగరాలకు వలస వచ్చిన యువతకు కార్పొరేట్ కంపెనీలు సురక్షిత ప్రాంతాలుగా ఉండాలి.

# పిఠాపురానికి మహర్దశ

కాకినాడ భారతశక్తి ప్రతినిధి, ఏప్రిల్ 17 :

ఏపీ ప్రభుత్వం పిఠాపురం నియోజకవర్గానికి తీపికబురు చెప్పింది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో పిఠాపురం మున్సిపాలిటీ హోదా సెలక్షన్ గ్రేడ్‌కు పెరిగింది.. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల పిఠాపురం మున్సిపాలిటీకి సంబంధించి హోదా అప్‌గ్రేడ్ చేయడానికి ప్రతిపాదనలు పంపారు. మున్సిపాలిటీ ఆదాయ, వ్యయాలను పరిశీలించి సెలక్షన్ గ్రేడ్‌కు హోదా పెంచేందుకు ఆమోదం తెలిపారు. పిఠాపురానికి సెలక్షన్ గ్రేడ్ హోదా రావడంతో అదనపు నిధులు వచ్చే అవకాశం ఉంటుంది.ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గానికి ఏపీ ప్రభుత్వం తీపికబురు చెప్పింది. పిఠాపురం మున్సిపాలిటీ ని సెకండ్ గ్రేడ్ నుంచి సెలక్షన్ గ్రేడ్ మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. పిఠాపురం మున్సిపాలిటీ కౌన్సిల్, స్పెషల్ ఆఫీసర్ చేసిన ప్రతిపాదనల్ని ప్రభుత్వానికి పంపించారు. పిఠాపురం మున్సిపాలిటీకి 2021 నుంచి 2025 వరకు వచ్చిన ఆదాయం, వ్యయం వివరాలను పరిశీలించారు. అనంతరం సెకండ్ గ్రేడ్ నుంచి సెలక్షన్ గ్రేడ్ మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేసేందుకు ఆమోదం తెలియజేయడంతో ఉత్తర్వులు జారీ అయ్యాయి.పిఠాపురానికి 1957లో మున్సిపాలిటీ హోదా వచ్చింది.. అయితే జనాభా ప్రాతిపదికన ప్రస్తుతం 30 వార్డులు ఉన్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం 55వేలమంది వరకు ఉండగా.. ఆ తర్వాత జనాభా సంఖ్య భారీగా పెరిగింది. అలాగే పిఠాపురం ఆధ్యాత్మిక క్షేత్రంగా ఉంది.. ఇక్కడ పాదగయ క్షేత్రం, కుక్కుటేశ్వరస్వామి, పదోశక్తి పీఠం పురుహూతిక అమ్మవారు, దత్తాత్రేయ స్వామి, స్వయంభూ శ్రీపాద వల్లభుడి ఆలయం, కుంతీమాధవస్వామి ఆలయాలు ఉన్నాయి. పిఠాపురంలోని ఆలయాలకు భక్తులు భారీగా తరలివస్తుంటారు.. దీంతో ఆదాయం కూడా పెరిగింది.డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిఠాపురం మున్సిపాలిటీని సెకండ్ గ్రేడ్ నుంచి సెలక్షన్ గ్రేడ్ మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేసేందుకు చొరవ తీసుకున్నారు. అధికారులు ప్రతిపాదనలు పంపగానే ఆమోదం తెలిపి సెలక్షన్ గ్రేడ్‌కు అప్‌గ్రేడ్ చేశారు. పిఠాపురం మున్సిపాలిటీ సెలక్షన్ గ్రేడ్‌గా అప్‌గ్రేడ్ కావడంతో.. త్వరలో ఇక్కడ గ్రూప్-1 అధికారిని కమిషనర్‌గా నియమించనున్నారు. హోదా పెరగడంతో మున్సిపాలిటీలో ఉద్యోగుల సంఖ్యను కూడా పెంచే అవకాశం ఉంది. ఇటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి భారీగా నిధులు కూడా వచ్చే అవకాశం ఉంది. మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాలు మెరుగుపరిచేందుకు మంచి అవకాశం వస్తుంది. ఇప్పటికే ఏపీ ప్రభుత్వం పిఠాపురం అభివృద్ధి కోసం పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.. తాజాగా పిఠాపురం మున్సిపాలిటీకి సెలక్షన్ గ్రేడ్‌గా మార్చారు.ఏదైనా మున్సిపాలిటీకి వార్షిక ఆదాయం రూ. 8 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ ఉంటే కనుక సెలక్షన్ గ్రేడ్ మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేస్తారు. మున్సిపాలిటీ ఆదాయ, వ్యయాలకు సంబంధించి వివరాలను పరిశీలించి ప్రభుత్వం హోదాను పెంచుతుంది. అంతేకాదు ఈ మున్సిపాలిటీలలో జనాభా ప్రాతిపదికన వార్డుల సంఖ్య 20 నుంచి 50 వరకు ఉండొచ్చు. ఏపీ ప్రభుత్వం ఇటీవల మున్సిపాలిటీల గ్రేడ్‌ను పెంచింది.. ఇప్పుడు పిఠాపురం మున్సిపాలిటీ గ్రేడ్ కూడా పెంచారు. అంతేకాదు ఠాపురం రైల్వే స్టేషన్‌ను అమృత్ భారత్ స్టేషన్ల పథకం కిందకు తీసుకువచ్చింది. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద పిఠాపురం రైల్వే స్టేషన్ అభివృద్ధి చేయాలంటూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేసిన ప్రతిపాదనలకు రైల్వే మంత్రిత్వశాఖ ఆమోదం తెలిపింది.




37.25 కోట్ల రూపాయలతో పిఠాపురం రైల్వే స్టేషన్‌లో మౌలిక వసతులు అభివృద్ధి చేయనున్నారు. ఈ పనులు అన్నీ పూర్తి అయితే పిఠాపురం రైల్వే స్టేషన్ సకల సౌకర్యాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు కానుంది. మరోవైపు పవన్ కళ్యాణ్ పిఠాపురంలో క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లిన సమయంలో రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు అశుభ్రత, దుర్గంధంతో ఉండటాన్ని పరిశీలించారు. రైల్వే స్టేషన్ పరిసరాలను తక్షణం శుభ్రం చేయాలని అక్కడి అధికారులను ఆదేశించారు.అనంతరం ఈ ఏడాది జనవరి నెలలో ఢిల్లీ పర్యటనకు వెళ్లిన పవన్ కళ్యాణ్.. పర్యటనలో పలువురు కేంద్ర మంత్రులతో భేటీ అయ్యారు. ఈ క్రమంలోనే రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశమైన పవన్ కళ్యాణ్.. పిఠాపురం రైల్వే స్టేషన్ అభివృద్ధి అంశం గురించి ప్రత్యేకంగా చర్చించారు. ఆధ్యాత్మికంగా ముఖ్య పట్టణమైన పిఠాపురానికి సుదూర ప్రాంతాల నుంచి సందర్శకులు వస్తుంటారని.. వారి సౌకర్యం కోసం పిఠాపురం రైల్వే? స్టేషన్‌ను అమృత్ భారత్ స్టేషన్ల పథకం కింద అభివృద్ధి చేయాలని రైల్వే మంత్రిని పవన్ కళ్యాణ్ కోరారు.

# కొత్త ఈసీగా అనిల్ చంద్ర పునేఠా ?

విజయవాడ, భారతశక్తి ప్రతినిధి, ఏప్రిల్ 17 :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ)గా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అనిల్ చంద్ర పునేఠా నియమితులయ్యే అవకాశం ఉంది. ఈ పోస్టుకు పునేఠా పేరు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. పునేఠా నియామకానికి ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. త్వరలోనే గవర్నర్ ద్వారా నియామక ప్రక్రియ పూర్తిచేయనున్నట్లు సమాచారం. పునేఠా 2019 ఎన్నికలకు ముందు అప్పటి టీడీపీ ప్రభుత్వ హయాంలో చీఫ్ సెక్రటరీగా పనిచేశారు. అయితే 2019 ఎన్నికల సమయంలో వైఎస్సార్‌సీపీ ఫిర్యాదుతో కేంద్ర ఎన్నికల సంఘం ఆయన్ను సీఎస్ పోస్టు నుంచి తప్పించగా.. ఆ తర్వాత ఆయన రిటైర్ అయ్యారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన్ను విజిలెన్స్ కమిషనర్‌గా నియమించారు. తాజాగా ఎన్నికల కమిషనర్‌గా పునేఠా సేవల్ని వినియోగించుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది.రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) నీలం సాహ్ని పదవీకాలం మార్చి నెలాఖరుతో ముగిసిన సంగతి తెలిసిందే. ఆ స్థానంలో పునేఠాకు అవకాశం ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. పునేఠా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ)గా బాధ్యతలు అప్పగిస్తే.. విజిలెన్స్ కమిషనర్‌గా మరో రిటైర్డ్ ఐఏఎస్, మాజీ సీఎస్ నీరభ్ కుమార్‌ను నియమించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.అనిల్ చంద్ర పునేఠా సొంత రాష్ట్ర ఉత్తరాఖండ్. ఎకనమిక్స్‌లో గ్రాడ్యుయేషన్ చేసిన ఆయన.. రూరల్ డెవలప్‌మెంట్‌లో పీజీ చదివారు. ఎల్ఎల్‌బీ కూడా పూర్తి చేశారు. 1984 బ్యాచ్ ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు చెందిన పునేఠా.. కడప జిల్లా రాజంపేట సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టడం ద్వారా ఐఏఎస్ అధికారిగా తన కెరీర్‌ను ప్రారంభించారు. శ్రీకాకుళం జిల్లా కలెక్టర్‌గా పని చేసిన సమయంలో ఆయన వరుసగా మూడుసార్లు ఉత్తమ కలెక్టర్‌గా అవార్డు అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా, భూపరిపాలన ప్రధాన కమిషనర్ గా, ఉద్యాన, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్‌గా, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగానూ ఆయన పనిచేశారు2018 సెప్టెంబర్‌లో నాటి టీడీపీ ప్రభుత్వం అనిల్ చంద్ర పునేఠాకు సీఎస్‌గా బాధ్యతల్ని అప్పగించింది. అయితే 2019 ఎన్నికల సమయంలో ఇంటెలిజెన్సీ డీజీ బదిలీ విషయంలో ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాలను అమలు చేయడంలో జాప్యం చేశారనే కారణంతో.. చీఫ్ సెక్రటరీ పదవి నుంచి ఆయన్ను తప్పించింది. ఎల్వీ సుబ్రహ్మణ్యంను నూతన సీఎస్‌గా నియమించింది. ఆ తర్వాత పునేఠా ఏపీ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా పని చేశారు. ఉత్తరాఖండ్ రాష్ట్రానికి చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్‌గానూ ఆయన పని చేశారు.

# విశాఖపట్నం టు భోగాపురం ట్రాఫిక్ ఫ్రీ జర్నీకి ప్లాన్

విశాఖపట్టణం,భారతశక్తి ప్రతినిధి, ఏప్రిల్ 17 :

భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ త్వరలోనే అందుబాటులోకి రానుంది.. అన్నీ కుదిరితే జులై, లేని పక్షంలో ఆగస్టు నెలలో ప్రారంభించే అవకాశం ఉంది. ఈ విమానాశ్రయం అందుబాటులోకి వస్తే విశాఖపట్నంలో ప్రస్తుతం ఉన్న ఎయిర్‌పోర్ట్‌ను నేవీకి అప్పగించనున్నారు. అప్పుడు విశాఖపట్నం నుంచి భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు రాకపోకలు పెరుగుతాయి. అయితే ఆనందపురం దగ్గర ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతుండటంతో కొత్తగా ఫ్లై ఓవర్ ప్లాన్ చేశారు.. అలైన్‌మెంట్ ఫైనల్ చేసి డీపీఆర్ కోసం పంపారు.విశాఖపట్నం నుంచి భోగాపురం ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీపై ఏపీ ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. విశాఖపట్నం నుంచి భోగాపురం విమానాశ్రయానికి వెళ్లేవారికి కీలకమైన ఆనందపురం జంక్షన్ దగ్గర ట్రాఫిక్ సమస్యలు వెంటాడుతున్నాయి.ఈ క్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు ఈ విషయాన్ని గ్రహించి ట్రాఫిక్ ఇబ్బందులకు చెక్ పెట్టే దిశగా ఆలోచన చేశారు. ఆనందపురం జంక్షన్ మీదుగా.. విశాఖపట్నం నుంచి అనకాపల్లి వైపు వెళ్లే వాహనాలు.. అటు భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లే వాహనాలు సాఫీగా వెళ్లేలా కొత్త ప్రతిపాదనను తీసుకొచ్చారు. ఆనందపురం జంక్షన్ దగ్గర భోగాపురం వైపు వెళ్లేలా కొత్తగా ఓ ఫ్లైఓవర్‌ను నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖపట్నం వచ్చిన సమయంలో కొత్త ఫ్లై ఓవర్ గురించి ప్రస్తావించారు. ఈ ప్రతిపాదనలకు సీఎం ఓకే చెప్పడంతో అధికారులు ఈ ఫ్లై ఓవర్‌కు సంబంధించి అలైన్‌మెంట్ ఖరారు చేశారు. 45 రోజుల్లో డీపీఆర్ సిద్ధం చేసి.. ఆమోదం రాగానే పనులు ప్రారంభించాలని భావిస్తున్నారు.ఇటీవల ఆనందపురం జంక్షన్, కూరగాయల మార్కెట్, పూల మార్కెట్‌లను ప్రజా ప్రతినిధులు, కలెక్టర్ పరిశీలించారు. అక్కడ ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు.. ప్రస్తుతం ఆనందపురం జంక్షన్ దగ్గర ఉన్న మార్కెట్‌ను మరోచోటికి తరలించాలని ఆలోచన చేస్తున్నారు. ఈ మార్కెట్‌ను తరలిస్తే.. రాబోయే రోజుల్లో ఆనందపురం జంక్షన్ దగ్గర భవిష్యత్తులో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఉంటుందని భావిస్తున్నారు. ఈ అంశంపై కూడా ఫోకస్ పెట్టిన అధికారులు.. శాశ్వత పరిష్కారానికి అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసే పనిలో ఉన్నారు. ఇటు అనకాపల్లి వెళ్లే వాహనాలు, అటు భోగాపురం వైపు వెళ్లే వాహనాలకు ఆనందపురం జంక్షన్ దగ్గర ట్రాఫిక్ ఫ్రీ జర్నీ కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.మరోవైపు విశాఖపట్నం నుంచి భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు అనుసంధానంగా నిర్మిస్తున్న రోడ్ల నిర్మాణంపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. వీఎంఆర్డీఏ, జీవీఎంసీ, ఆర్ ఓ బీ శాఖలు ఈ రోడ్ల పనులు జరుగుతున్నాయి. విశాఖపట్నం ఎంపీ భరత్, వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్, వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్ భరత్‌లు ఈ ప్రాజెక్టులపై సమీక్ష చేశారు. తిమ్మాపురం నుంచి మారికవలస రోడ్డు రహదారి పనులు ముగింపు దశకు వచ్చాయని ఎంపీ భరత్ తెలిపారు. అడవివరం నుంచి శొంఠ్యాం ఆరు లేన్ల రోడ్డుకు అనుమతులు వచ్చాయని.. ఆ పనులు ఊపందుకున్నాయన్నారు. నేరళవలస?కొత్తవలస, బోయపాలెం?కాపులుప్పాడ రహదారులు ఏప్రిల్ చివరినాటికి పూర్తవుతాయన్నారు.పెందుర్తి ప్రాంతంలోని రోడ్డు పనులు మే?జూన్ నాటికి పూర్తి చేసే అవకాశం ఉందని భరత్ తెలిపారు. భీమిలి టు దొరతోట రోడ్డును 100 అడుగుల వెడల్పుతో అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ రోడ్లను నేషనల్ హైవేలతో అనుసంధానానికి ఇప్పటికే అనుమతులు లభించాయన్నారు. జూన్ నాటికి విమానాశ్రయానికి అనుసంధానంగా ఉన్న ఏడు కీలకమైన రోడ్లను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని.. ప్రజలకు ఇబ్బందులు లేకుండా, పనులను వేగంగా పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# చంద్రబాబు స్కెచ్...

విజయవాడ, భారతశక్తి ప్రతినిధి, ఏప్రిల్ 17 :

తెలుగుదేశం పార్టీకి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా లోకేష్ నియమితులయ్యారు. నిన్ననే తెలుగుదేశం పార్టీ కమిటీలను సమూల ప్రక్షాళన చేసి ప్రకటించారు. సీనియర్లతోపాటు జూనియర్లకు ఎక్కువగా అవకాశాలు ఇచ్చారు. ప్రధానంగా లోకేష్ ఎంపిక వెనుక భారీ వ్యూహం ఉన్నట్లు అర్థం అవుతోంది. ప్రస్తుతానికి పార్టీపై పూర్తి పట్టు సాధించారు లోకేష్. ఈ తరుణంలో తరచు లోకేష్ సీఎం అనే మాట బయటకు వస్తోంది. మరోవైపు చంద్రబాబు యాక్టివ్ గానే ఉన్నారు. మరోసారి ఆయన ముఖ్యమంత్రి అయ్యేందుకు ఆరోగ్యంతో పాటు వయసు సహకరిస్తుంది. ఎందుకంటే ఆయన పూర్తి ఫిట్నెస్ కు ప్రాధాన్యమిస్తారు. మరోసారి ముఖ్యమంత్రి పదవి చేపట్టి ఏపీని ఒక రూపంలోకి తేవాలన్నది ప్రణాళికగా తెలుస్తోంది. అయితే జాతీయ స్థాయిలో సమన్వయం ఇప్పుడు ఏపీ ప్రభుత్వానికి అవసరం. ఆ అవసరం దృష్ట్యా జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి లోకేష్ కు కట్టబెట్టినట్లు తెలుస్తోంది.ప్రధానంగా మంత్రి లోకేష్ ఏపీ ప్రభుత్వంలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు. సీఎం చంద్రబాబు పాలన పై ఫుల్ ఫోకస్ పెట్టారు. అదే సమయంలో పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం హోదాతో పాటు గ్రామీణ అభివృద్ధి పై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. ఈ పరిస్థితుల్లో మంత్రి లోకేష్ విదేశీ పెట్టుబడులపై ఎక్కువగా ఫోకస్ చేశారు. అందులో సక్సెస్ అయ్యారు కూడా. పెద్ద ఎత్తున పరిశ్రమల ఏర్పాటుతో పాటు పెట్టుబడులను ఆకర్షించడంలో జాతీయస్థాయి సహకారం అవసరం. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాల్సి ఉంటుంది. అందుకే జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని కట్టబెట్టారు చంద్రబాబు. ఒక విధంగా ఇది లోకేష్ కు పట్టాభిషేకమే.ఏపీ సీఎం చంద్రబాబు ఎన్నో రకాల రాజకీయ కష్టాలు ఎదురయ్యాయి. ఆ సమయంలో ఆయనకు జాతీయస్థాయిలో పరిచయాలు ఎంతగానో దోహదపడ్డాయి. ఆ పరిచయాలతోనే రాజకీయ ఇబ్బందులను అధిగమించగలిగారు చంద్రబాబు. అయితే 2023 సెప్టెంబర్లో చంద్రబాబు అరెస్టు సమయంలో లోకేష్ జాతీయ స్థాయిలో తన తండ్రి అరెస్టుపై గట్టిగానే పోరాటం చేశారు. అప్పటినుంచి చంద్రబాబు సైతం లోకేష్ ను జాతీయస్థాయిలో ప్రమోట్ చేయాలని భావించారు. అందుకే కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే కేంద్ర పెద్దలతో లోకేష్ కు సాన్నిహిత్యం పెంచేలా చేశారు. లోకేష్ కూడా తనను తాను ప్రూవ్ చేసుకున్నారు. కేంద్ర పెద్దలు గుర్తించేలా తనను తాను మార్చుకున్నారు. ప్రస్తుతం జాతీయ స్థాయిలో ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్నా కేంద్ర పెద్దల నుంచి లోకేష్ కు పిలుపు వస్తోంది. ఎన్డీఏ పరంగా ఎన్నికల ప్రచారానికి ప్రత్యేక ఆహ్వానం వస్తోంది. మరోవైపు ప్రధాని నరేంద్ర మోడీ వద్ద కూడా పరపతి పెంచుకున్నారు లోకేష్. యోగాంధ్రా వేడుకలను నిర్వహించి.. సమర్థవంతమైన నాయకత్వం లోకేష్ వద్ద ఉందని గుర్తించేలా చేశారు. ప్రధాని ప్రత్యేకంగా ఆహ్వానించి లోకేష్ తో చర్చలు జరిపారు అంటే ఆయన స్థాయి ఏ స్థాయిలో పెరిగిందో అర్థం అవుతోంది. ప్రస్తుతానికి రాష్ట్ర పాలనలో సీఎం చంద్రబాబుకు డోకా లేదు. పవన్ సాయం ఎలానూ ఉంది. అందుకే జాతీయస్థాయిలో లోకేష్ ను మరింత ప్రమోట్ చేయాలన్న ఉద్దేశంతోనే జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇచ్చినట్లు స్పష్టమవుతోంది.

# బలమైన వ్యూహంతో కమలం

విజయవాడ ఏప్రిల్ 17, భారతశక్తి ప్రతినిధి, ఏప్రిల్ 17 :

బీజేపీ ఆంధ్రప్రదేశ్ లో బలంగా ఉంది. ప్రజా క్షేత్రంలో బలంగా లేకపోయినప్పటికీ అన్ని బలమైన ప్రాంతీయ పార్టీలతో కమలం పార్టీకి అవగాహన ఉంది. ఆంధ్రప్రదేశ్ లో ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటికీ బీజేపీ అధికారంలోకి వచ్చినట్లే. ఎందుకంటే టీడీపీతో నేరుగా అలయన్స్ లో ఉంటే పార్లమెంటు స్థానాలు, శాసనసభ స్థానాల్లో తమ పార్టీకి ప్రాతినిధ్యం ఉంటుంది. అందుకే టీడీపీ, జనసేనతో అలయన్స్ ను బీజేపీ గత ఎన్నికలకు ముందు కుదుర్చుకుంది. అదే తెలంగాణలో బీజేపీ బలంగా ఉండటంతో పాటు సెంటిమెంట్ కారణంతో ఆ కూటమి తెలంగాణలో ఏర్పాటు కాలేదు.మాజీ పార్లమెంటు సభ్యుడు ఉండవల్లి అరుణ్ కుమార్ చెప్పినట్లుగా ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ కానీ, వైసీపీ కాని అధికారంలో ఉంటే అది బీజేపీ కూడా అధికారంలో ఉన్నట్లే లెక్క అనుకోవాలి అన్న మాట అక్షర సత్యం. ఏపీలో బీజేపీకి ప్రత్యర్థిపార్టీ అనేది లేదు. ఉన్న జాతీయ కాంగ్రెస్ పార్టీకి ఓటు బ్యాంకు లేదు. రాష్ట్ర విభజన కారణంగా ఏపీ ప్రజలు కాంగ్రెస్ పార్టీని ప్రజలు దూరం పెడుతున్నారు. అది బీజేపీకి వరంగా మారింది. అందుకే ఏపీలో ఎవరు అధికారంలోకి వచ్చినప్పటికీ పెద్దగా రాజకీయంగా ఇబ్బంది ఉండదన్నది వాస్తవం. అందుకే ఏపీలో పార్టీని బలోపేతం చేయడంపై కూడా పెద్దగా నేతలు ఫోకస్ పెట్టడం లేదన్న వాదనలు కూడా ఉన్నాయి.బీజేపీ కేంద్ర నాయకత్వానికి ఏపీ ఒక్కటే ముఖ్యం కాదు. దేశంలో అన్ని రాష్ట్రాలు ముఖ్యం. ప్రధానంగా తాము బలంగా ఉన్న రాష్ట్రాల్లో మరింత బలపడాలంటే అక్కడ ఎక్కువ నిధులు కేటాయించాలి. అలాగే ఎక్కువ సంఖ్యలో ప్రాజెక్టులు ఇవ్వాలి. అప్పుడే అక్కడ మరింత బలోపేతం అవుతామన్నది బీజేపీ ఆలోచన. బీజేపీకే కాదు.. కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ నాయకత్వం ఆ విధంగానే ఆలోచిస్తుంది. బీజేపీ తప్పిదం ఇందులో ఏమాత్రం లేదు. బీజేపీ 2029 ఎన్నికల తర్వాత ఆంధ్రప్రదేశ్ లో బలోపేతం చేసుకునే దిశగా ప్రయత్నాలు ప్రారంభించే అవకాశాలను కొట్టిపారేయలేం. ఎందుకంటే తమకు ఉత్తరాదిన ఉన్న బలం సరిపోతుంది. అలాగని ఉత్తరాదితో సరిపెట్టుకోకుండా.. దక్షిణాదిన కూడా ప్రాంతీయ పార్టీలను బలహీన పర్చి, తాను బలపడేందుకు ప్రయత్నిస్తుందన్నది విశ్లేషకుల అంచనా. అందుకే బీజేపీకి ఎటు చూసినా ఏపీ విషయంలో లక్కు ఉన్నట్లే కనిపిస్తుంది.

ఫ్యాన్ పై విమర్శల వెల్లువ

ఏపీ లో రాజకీయ పార్టీలు అన్నీ ఒక తాను ముక్కలే. టీడీపీ ఎటూ ఎన్డీఏ భాగస్వామి. అందుకే దానిని తప్పుపట్టాల్సిన అవసరం లేదు. పార్లమెంటు లో ఏ బిల్లు పెట్టినప్పటికీ టీడీపీ ఖచ్చితంగా మద్దతు తెలపాల్సిందే. కానీ వైసీపీ ఏపీలో ప్రతిపక్షంలో ఉంది. ఒక రకంగా చెప్పాలంటే గత ఎన్నికల్లో బీజేపీ కూటమిని ఎదుర్కొని అది 11 స్థానాలకు పరిమితమయింది. అలాంటి వైసీపీ కేంద్ర



ప్రభుత్వం ప్రతిపాదించే ప్రతి బిల్లుకు ఆమోదం తెలుపుతూ.. తలాడిస్తూ ఉండటం.. బీజేపీకి అండగా నిలుస్తుంది. ఇది రాజకీయంగా వైసీపీకి కొంత నష్టం చేకూరుస్తుందన్నది అందరి వాదన. పొరుగున ఉన్న తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల పార్టీలను చూసి అయినా నేర్చుకోండంటూ హితవు చెబుతున్నారు.డీ లిమిటేషన్ కారణంగా దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని తెలిసినా తలాడించే పార్టీని ఏపీ ప్రజలు ఎందుకు విశ్వసించాలన్న ప్రశ్న సోషల్ మీడియాలో ఎదురవుతుంది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం అప్పుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ను కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఏ మాత్రం ఆదుకోవడం లేదు. పోలవరం ప్రాజెక్టుకు మినహా.. రాజధాని నిర్మాణానికి కూడా కనీసం నిధులను కూడా ప్రత్యేకంగా కేటాయించలేదు. అలాగే పునర్విభజన హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయలేదు. అలాంటి కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలవడంపై జగన్ పార్టీని సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారు. బీజేపీకి బీ టీంగా వ్యవహరిస్తున్నారు.రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టిన జగన్ కేవలం వ్యక్తిగత ప్రయోజనాల కోసమే బీజేపీ ప్రభుత్వానికి మద్దతు ప్రకటిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే వైసీపీ నేతల వాదన మరోలా ఉంది. కాంగ్రెస్ పార్టీ తమ పార్టీ అధినేతను పదహారు నెలల పాటు జైలులో ఉంచిందని, రాష్ట్ర విభజనకు కారణమయిన కాంగ్రెస్ తో తాము ఎలా చేతులు కలుపుతామని ప్రశ్నిస్తున్నారు. అయితే రాష్ట్ర విభజన జరిగి పదేళ్లకు పైగా అవుతున్నప్పటికీ రాష్ట్ర ప్రయోజనాలను పక్కన పెట్టి స్వార్థ ప్రయోజనాల కోసం ఫ్యాన్ పార్టీ పాకులుండుతుందని, అందుకే ఇలా వ్యవహరిస్తుందని సోషల్ మీడియాలో వైసీపీని విమర్శిస్తున్నారు.

## మంచిర్యాలలో ఘోర రోడ్డు ప్రమాదం

మంచిర్యాల జిల్లా భారతశక్తి ప్రతినిధి, ఏప్రిల్ 17 :

మేడారం వద్ద గురువారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ నుంచి నిజామాబాద్ కు కుటుంబంతో కారులో వెళ్తున్నవారు, మేడారం ఐఓసీ పెట్రోల్ పంపు వద్ద గేదెలను రోడ్డు దాటించేందుకు ప్రయత్నిస్తున్న కాపరిని, గేదెను ఢీకొట్టారు. కారులో ఎయిర్ బ్యాగ్స్ తెరుచుకోవడంతో కారులో ప్రయాణిస్తున్నవారు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. రోడ్డు భద్రతా సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని, క్షతగాత్రులను 108 అంబులెన్స్ ద్వారా మంచిర్యాల ఆస్పత్రికి తరలించారు.

## వాతావరణ శాఖ హెచ్చరిక: ఏప్రిల్ 19 నుండి మే 31 వరకు తీవ్ర వడగాల్పులు

పెద్దపల్లి జిల్లాలో ఏప్రిల్ 19 నుండి మే 31 వరకు, ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ప్రజలు బహిరంగ ప్రదేశాలకు వెళ్లరాదని వాతావరణ శాఖ అత్యవసర హెచ్చరిక జారీ చేసింది. ఈ సమయంలో ఉష్ణోగ్రతలు 45లీఅ నుండి 55లీఅ వరకు పెరగవచ్చని, భూమిపై నేరుగా 70% అతినీలలోహిత కిరణాలు ప్రసరిస్తాయని తెలిపింది. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లేదా అకస్మాత్తుగా అస్వస్థత కలిగితే వెంటనే వైద్యుడిని సంప్రదించాలని, గదులలో గాలి వచ్చేలా తలుపులు తెరిచి ఉంచాలని సూచించింది. అధిక వేడి కారణంగా మొబైల్ పేలే ప్రమాదం ఉన్నందున మొబైల్ వినియోగాన్ని తగ్గించాలని కోరింది.

## కేటీపీపీలో భారీ అగ్నిప్రమాదం

భూపాలపల్లి భారతశక్తి ప్రతినిధి, ఏప్రిల్ 17 :

జిల్లాలోని చెల్పూర్ కేటీపీపీలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ప్లాంట్ ఆవరణలో నిల్వ ఉంచిన రిజెక్ట్ కోల్ (బొగ్గు చూర) ఒక్కసారిగా అంటుకోవడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. వేసవి తీవ్రత కారణంగా ఎండ వేడికి బొగ్గు నిల్వల్లో మంటలు పుట్టినట్లు తెలుస్తోంది. గాలి ప్రభావంతో మంటలు వేగంగా వ్యాపించి, ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ కమ్మేసింది. కిలోమీటర్ల మేర నల్లని పొగ మేఘాలు కనిపిస్తుండటంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ప్లాంట్ అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసే చర్యలు చేపట్టారు.

## గుడిసెలోకి దూసుకెళ్లిన కారు తప్పిన పెను ప్రమాదం

చిలకలూరిపేట ఏప్రిల్ 17

పొలిరెడ్డిపాలెం వద్ద గురువారం రాత్రి ఒక గుడిసెలోకి కారు దూసుకెళ్లింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన ఒక కారు అతివేగంతో అదుపుతప్పి గుడిసెలోకి దూసుకెళ్లింది.సమయానికి అందులో మనుషులు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని, స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. కారులో ఉన్న మనుషులు కారు ని అక్కడ వదిలిపెట్టి పరారయ్యారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## = ఏయూలో ఉద్రిక్తత? పోలీసుల మోహరింపు

విశాఖపట్నంవందేళ్ల ఉత్సవాల వేళ ఆంధ్రా యూనివర్సిటీలో వివాదం చెలరేగింది. రిజిస్ట్రార్ కార్యాలయం ముందు ఎస్ఎఫ్ఐ నేతలు జెండా కట్టారు. సదరు చెండాను ఏయూ అధికారులు తొలగించారు. క్యాంపస్ బయట జెండా తొలగించడాన్ని ఎస్ఎఫ్ఐ ఖండించింది.

## తెరుచుకోనున్న ప్యారీ షుగర్స్ రిఫైనరీ ప్లాంట్

కాకినాడ, భారతశక్తి ప్రతినిధి, ఏప్రిల్ 17 :

కాకినాడలో ప్యారీ షుగర్స్ రిఫైనరీ ప్లాంట్ మూతపడింది.. వాకలపూడి సెజ్‌లో ఉన్న రిఫైనరీ ప్లాంట్‌ను మూసివేస్తున్నట్లు కార్మికులకు సమాచారం ఇచ్చారు. అలాగే కలెక్టర్‌తో పాటుగా ఇతర శాఖల అధికారులకు మెయిల్ ద్వారా తెలిపారు. నష్టాలు రావడంతో కంపెనీ యాజమాన్యం ఈ నిర్ణయం తీసుకుంది. యూనిట్ ప్రారంభించిన దగ్గర నుంచి వరుసగా ఇబ్బందులు ఎదురవుతూనే ఉన్నాయని చెబుతున్నారు. విదేశాల నుంచి ముడి చక్కెర ఈఐడీ ప్యారీ కంపెనీ అనుబంధ సంస్థ పీఎస్ఆర్ఐపీఎల్ (ప్యారీ షుగర్స్ రిఫైనరీ ఇండియా ప్రైవేటు లిమిటెడ్) ప్లాంట్‌కు దిగుమతి అయ్యేది. ఈ ముడి చక్కెరను ప్లాంట్2లో శుద్ధి చేసి మళ్లీ ఎగుమతి చేసేవారు. ఈ ప్లాంట్ ప్రారంభించినప్పటి నుంచి ఇబ్బందుల్ని ఎదురవుతున్నాయి. 2025-2026 ఆర్థిక సంవత్సరంలో రూ.1406 కోట్ల నష్టాలు వచ్చాయి. ఈ క్రమంలో మార్చి 31న కంపెనీ బోర్డు సమావేశంలో ప్లాంట్ మూసివేయాలని డైరెక్టర్లు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు కలెక్టర్‌కు, పరిశ్రమలు, ఇతర శాఖలకు సమాచారం ఇచ్చారు.. ప్లాంట్‌కు కాంట్రాక్ట్ కార్మికులు రావొద్దని చెప్పారు.వాకలపూడి సెజ్‌లో ప్యారీ షుగర్స్ రిఫైనరీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన యూనిట్‌ను ప్రారంభించారు. ముందు ఈ ప్లాంట్‌ను గ్యాస్‌తో నడిపించాలని ప్లాన్ చేసినా.. గ్యాస్ అందుబాటులో లేకపోవడంతో బొగ్గుతో నడిపించాల్సి వచ్చింది.. ఈ మౌలిక సదుపాయాల కోసం అదనంగా పెట్టుబడి పెట్టాల్సి వచ్చింది. 2015-2016లో ఈ యూనిట్‌లో ప్రొడక్షన్ మొదలైంది.. ప్రారంభంలో రోజుకు రెండే వేల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం ఉంటే.. దానిని 3వేల మెట్రిక్ టన్నులకు పెంచాలని భావించారు.కానీ మూడు వేల మెట్రిక్ టన్నులకు ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది.. ఆర్థికంగా కూడా నిలదొక్కుకోలేకపోయారు. అలాగే పలు కారణాలతో 2021నుంచి 2022 వరకు రెండు నెలల పాటూ ప్లాంట్‌లు పనులు ఆగిపోయాయి. ఆ తర్వాత 2022 నుంచి 2023లో వరుసగా ప్రమాదాలు జరిగాయి. దీంతో ప్లాంట్‌ను నెల రోజులకు పైగా మూసివేయాల్సిన పరిస్థితి వచ్చింది. షిప్పుల్లోకి లోడింగ్ కూడా ఆలస్యం కావడంతో భారీ జరిమానాలు చెల్లించడం ఇబ్బందిగ మారింది. వీటికి తోడు మార్కెట్‌లో చక్కెర ధరలు కూడా తగ్గడంతో మరిన్ని నష్టాలు వచ్చాయి. ఓవైపు రుణభారం కూడా పెరగడంతో యూనిట్‌ను నడపడం లాభదాయకం కాదని భావించారు. అందుకే ఈ యూనిట్‌ను మూసివేస్తున్నట్లు ప్రకటించారు. మొత్తం మీద నష్టాల కారణంగా కాకినాడలో ప్యారీ షుగర్స్ రిఫైనరీ ప్లాంట్ మూతపడింది.

===============

## కీలకం కానున్న 70 నియోజకవర్గాలు...

కోల్ కత్తా, భారతశక్తి ప్రతినిధి, ఏప్రిల్ 17 :

ఈసారి పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో పరిణామాలు వేగంగా మారిపోతున్నాయి. మూడుసార్లు అధికారంలోకి వచ్చిన మమత.. ఈసారి కూడా తమదే అధికారం అని స్పష్టంగా చెప్పలేని పరిస్థితి. అలాగని తాము ఈసారి అధికారంలోకి వస్తామని బిజెపి నాయకులు కూడా చెప్పుకోలేని దుస్థితి. ఈసారి ఎన్నడు లేని విధంగా బెంగాల్ ప్రజలు చాలా నిశ్శబ్దంగా ఉన్నారు.. అనేక సర్వే సంస్థలు రకరకాల వివరాలు వెల్లడిస్తున్నప్పటికీ.. బెంగాల్ ప్రజల నాడి అంత ఈజీగా దొరకడం లేదుఎన్నికల సంఘం తీసుకొచ్చిన ఎస్ఐఆర్ ద్వారా 91 లక్షల ఓట్లను తొలగించారు. దీంతో బెంగాల్ రాష్ట్రంలో ఎన్నికల పోరు అత్యంత ఆసక్తికరంగా మారింది. వాస్తవానికి కొన్నిచోట్ల 2021 ఎన్నికల్లో అభ్యర్థులు గెలిచిన మెజార్టీ కంటే ఎస్ఐఆర్ ద్వారా పోయిన నకిలీ ఓట్లే ఎక్కువగా ఉన్నాయి. ఈ క్రమంలో 11 జిల్లాలోని 70 అసెంబ్లీ స్థానాలు పశ్చిమ బెంగాల్ రాజకీయాలలో అత్యంత కీలకపాత్ర పోషించే అవకాశం కనిపిస్తోంది. ఇందులో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పోటీ చేసి ఓడిపోయిన నందిగ్రామ్, ఉప ఎన్నికల్లో గెలిచిన భవానిపూర్ నియోజకవర్గాలు ఉన్నాయి.ఇటీవల కాలంలో బెంగాల్ రాష్ట్రంలో వరస సంఘటనలు జరిగాయి. అవి మమత బెనర్జీ ప్రభుత్వాన్ని తీవ్రమైన ఇరకాటంలో పడేశాయి. స్పందన బెనర్జీ బయటికి రాలేక తప్పలేదు. కాకపోతే ఆమె డిఫెన్స్ చేస్తున్న విధానం ఓటర్లకు అంత ఈజీగా ఎక్కడం లేదు.. మెడికో విద్యార్థిని పై దారుణం.. అధికార తృణమూల్ కాంగ్రెస్ కార్యకర్తల ఘోరాలు.. పెరిగిపోయిన అవినీతి.. కేంద్ర దర్యాప్తు సంస్థల అధికారులను ఇబ్బంది పెట్టడం వంటి పరిణామాలు మమత బెనర్జీకి వ్యతిరేకంగా మారిపోయాయి.. అయితే వాటిపై క్లారిటీ ఇవ్వడంలో మమత పూర్తిగా విఫలమవుతున్నారు. అందువల్లే ఎన్నికల ప్రచారంలో ఆమె మునుపటి జోరు చూపించలేకపోతున్నారు.ఇక బిజెపి కూడా ప్రచార శైలిలో కాస్త దూకుడు చూపిస్తున్నప్పటికీ.. ప్రజలను మెప్పించే స్థాయిలో అది సాగలేకపోతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వయంగా రంగంలోకి దిగి ప్రచారం చేస్తున్నప్పటికీ.. బిజెపికి ఏకపక్షంగా సీట్లు వచ్చే పరిస్థితి లేదని అనేక రకాలైన విశ్లేషణలు వెల్లడిస్తున్నాయి. అటు అధికార తృణమూల్ కాంగ్రెస్.. ఇటు ప్రతిపక్ష బిజెపి హోరాహోరిగా పోరాడుతున్నాయి. ఈ రెండు పార్టీలు ఎన్నికల ప్రచారంలో నువ్వా నేనా అన్నట్టుగా సాగుతున్నప్పటికీ 11 జిల్లాలోని 70 స్థానాలే బెంగాల్ రాజకీయాలను తీవ్రంగా ప్రభావితం చేస్తాయని విశ్లేషణలను వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఈ 70 నియోజకవర్గాలలో అటు బిజెపి.. ఇటు తృణమూల్ కాంగ్రెస్ చావో రేవో అన్నట్టుగా ప్రచారం చేస్తున్నాయి. ఒకవేళ బిజెపి గనుక అధికారంలోకి వస్తే మమతా బెనర్జీ అక్రమాలపై దర్యాప్తు చేపడతామని ఆ పార్టీ నేతలు అంటున్నారు. బెంగాల్ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రాదని.. బిజెపి మత రాజకీయాలకు బెంగాల్ ప్రజలు ఆకర్షితులు కాలేరని తృణమూల్ కాంగ్రెస్ నేతలు అంటున్నారు. మొన్నటిదాకా చేపల పంచాయతీ.. ఇప్పుడేమో 70 నియోజకవర్గాల వ్యవహారం.. మొత్తానికి పశ్చిమ బెంగాల్ ఎన్నికలు నిత్యం అటు జాతీయ మీడియాలో.. ఇటు సోషల్ మీడియాలో చర్చకు దారితీస్తూనే ఉన్నాయి.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఏడీఈ..

### రూ.10 లక్షల బిల్లు పాస్ చేసేందుకు రూ.30 వేల డిమాండ్:

సిరికొండ : భారతశక్తి ప్రతినిధి, ఏప్రిల్ 17 :

విద్యుత్ లైన్ల మరమ్మతులకు సంబంధించిన బిల్లును మంజూరు చేసేందుకు లంచం ఆశించిన నల్గొండ జిల్లా దేవరకొండ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ (ఏడీఈ) సిరికొండ సైదులు ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిపోయాడు. కంబాలపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో అక్టోబర్ 2025లో వీచిన గాలివానకు దెబ్బతిన్న 33/11 కేవీ విద్యుత్ లైన్లను ఓ వ్యక్తి పునరుద్ధరించాడు. ఇందుకు సంబంధించిన రూ.10 లక్షల బిల్లును ప్రాసెస్ చేసి పై అధికారులకు పంపేందుకు సదరు ఏడీఈ రూ.30 వేలు డిమాండ్ చేశాడు.

బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు, ఏప్రిల్ 16న తన కార్యాలయంలో లంచం డబ్బులు తీసుకుంటుండగా సైదులును రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని, అతని వద్ద నుంచి నగదును స్వాధీనం చేసుకున్నారు. విధి నిర్వహణలో అవినీతికి పాల్పడిన నిందితుడిని అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం నాంపల్లిలోని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరచనున్నట్లు అధికారులు వెల్లడించారు.

## జనాభా లెక్కలు ఇలా?

విజయవాడ, ఏప్రిల్ 17,భారతశక్తి ప్రతినిధి,

జనగణన ప్రారంభమయింది. ప్రస్తుతం ఈరోజు నుంచి స్వీయ నమోదు కార్యక్రమం ప్రారంభమయింది. ఏప్రిల్ నెల 16 నుండి 30 ప్రజలు ఎవరికి వారు.. స్వంతగా వివరాలు నమోదు చేసుకోవచ్చు. మే 1 నుండి జనాభా లెక్కల అధికారి మీ ఇంటికి వచ్చి పలు ప్రశ్నలు వేస్తారు. వీటికి మీరు సరైన సమాధానం చెప్పాల్సి ఉంటుంది.

జనగణన -2027 లో భాగంగా ఫేజ్-1 ఇళ్ల జాబితా సేకరణ లో అడిగే ప్రశ్నలు ఇలా ఉన్నాయి.

1. ఇంటి నంబరు
2. జనగణన జాబితాలో కేటాయించిన సంబరు
3. ఇంటిలో ఫ్లోర్ కు వాడిన మెటీరియల్
4. ఇంటి గోడల నిర్మాణంలో ప్రధానంగా వాడిన మెటీరియల్
5. ఇంటి పైకప్పులో వాడిన మెటీరియల్
6. ఇంటిని ఎలా వాడుతున్నారు? (రెసిడెన్షియల్, పారిశ్రామికంగా, వాణిజ్యపరంగా, ఖాళీగా ఉందా)
7. ఇల్లు ఆవాసయోగ్యంగా ఉందా? శిథిలావస్థలో ఉందా?
8. కుటుంబ సభ్యుల సంఖ్య ఎంత?
9. ప్రస్తుతం ఇంట్లో ఉంటున్న వారెంతమంది ?
10. ఇంటి పెద్ద పేరు?
11. ఇంటి పెద్ద మహిళ? పురుషుడా?
12. ఇంటి పెద్ద ఎస్సీ, ఎస్టీ లేదా ఇతర సామాజిక వర్గానికి చెందినవారా ?
13. ఉంటున్న ఇల్లు సొంతమా? అద్దె ఇల్లా?
14. ఇంట్లో ఎన్ని గదులు వాడుకుంటున్నారు?
15. ఇంట్లో పెళ్లయిన జంటలు ఎన్ని ఉన్నాయి?
16. తాగునీటి కోసం ప్రధానంగా దేనిపై ఆధారపడుతున్నారు?
17. తాగునీటి వనరులు అందుబాటులో ఉన్నాయాః
18. ఇంట్లో విద్యుత్ అవసరాలకు ఏ వనరులు ఉపయోగిస్తున్నారు. విద్యుత్, సోలార్ విద్యుత్, ఇతర మార్గాలు?
19. మరుగుదొడ్లు ఇంట్లోనే ఉన్నాయా?
20. ఏ రకమైన మరుగుదొడ్లు ఉన్నాయి?
21. ఇంటికి డ్రైనేజీ వ్యవస్థ ఉందా?
22. బాత్రూమ్ కు పైకప్పు ఉందా? డ్రైనేజీ ఉందా?
23. కిచెన్ ఉందా? ఎల్పీజీ/పీఎనీ వాడుతున్నారా?
24. వంటకోసం ప్రధానంగా వాడే ఇంధనం?
25. రేడియో/ట్రాన్సిస్టర్ ఉందా?
26. టీవీ ఉందా?
27. ఇంట్లో ఇంటర్నెట్ కనెక్షన్ ఉందా?
28. ల్యాప్టాప్/కంప్యూటర్లు ఉన్నాయా ?
29. టెలిఫోన్/మొబైల్ ఫోన్లు/స్మార్ట్ ఫోన్లు ఎన్ని ఉన్నాయి?
30. ద్విచక్ర వాహనాలు ఏవేవి ఉన్నాయి?
31. కారు/జీవు/వ్యాన్ ఉన్నాయా? ఎన్ని ఉన్నాయి?

32 ఇంట్లో ప్రధానంగా తినే ధాన్యాలు ఏవి?

33. ఫోన్ నంబరు ఏంటి?

# కాళహస్తిలో రాహు, కేతు పూజలు ధరలు డబుల్ చేసిన పాలకమండలి

తిరుపతి భారతశక్తి ప్రతినిధి, ఏప్రిల్ 17 :

తిరుపతి జిల్లాలోని స్వర్ణముఖి నదీతీరంలో ఉన్న ప్రముఖ శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో పలు మార్పులు చేసిన ఆలయ పాలక మండలి వెల్లడించింది. ప్రధానంగా రాహు కేతు పూజలకు సంబంధించిన కీలక సంస్కరణలు చేసినట్లు తెలిపింది. సామాన్యులకు అందుబాటులోకి రాహు కేతు పూజలను తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు పేర్కొంది. అదే సమయంలో పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా భారీగా పెరిగిన వెండి ధరలకు అనుగుణంగా రూ.5 వేల రాహు కేతు పూజ టికెట్ ధరను పెంచుతున్నట్లు వివరించింది. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి.. ఆలయ ఛైర్మన్ కొట్టే సాయి ప్రసాద్.. ఈవో వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం ఆలయంలోని పరిపాలన భవనంలో పాలక మండలి సమావేశమై కీలక అంశాలపై చర్చలు జరిపారు. ఈ సమావేశంలో ప్రధానంగా 14 అంశాలను చర్చించి.. వాటికి ఆమోదం కల్పించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఉన్న ప్రతీ సామాన్య భక్తుడికి రాహు కేతు పూజలను మరింత చేరువ చేసేందుకు కీలక నిర్ణయం తీసుకున్నారు. నియోజకవర్గంలో తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న వారికి కేవలం రూ.100కే సామూహిక రాహు కేతు పూజలు నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అయితే వారంలో బుధవారం మాత్రమే స్థానికులకు ప్రత్యేకంగా ఈ అవకాశం కల్పించనున్నట్లు పాలక మండలి తెలిపింది.ఇక వెండి ధరలు పెరుగుతూ ఉన్న నేపథ్యంలో రూ.500ల రాహు కేతు పూజలను రద్దు చేస్తూ పాలక మండలి కీలక నిర్ణయం తీసుకుంది. అదే సమయంలో రూ.5 వేల రాహు కేతు పూజలను మరో వెయ్యి రూపాయలు పెంచి.. రూ.6 వేలు చేసినట్లు ప్రకటించింది. అదే సమయంలో దీంతో రాహు కేతు పూజల ప్రారంభ టికెట్ ధర రూ.750గా ఉంది. ఆ తర్వాత




రూ.1500, రూ.2500, రూ.6 వేలుగా టికెట్ ధరలను నిర్ణయించారు.ఈ క్రమంలోనే శ్రీకాళహస్తీశ్వరాలయంలోని రూ.500ల అంతరాలయం దర్శనం టికెట్ తీసుకునే భక్తులకు ఒక లడ్డు, ఒక వడను ఉచితంగా అందించాలని కూడా ఈ సమావేశంలో తీర్మానించినట్లు ఆలయ వర్గాలు వెల్లడించాయి. మరోవైపు.. భరద్వాజ తీర్థం అభివృద్ధితోపాటు.. క్యూ లైన్లలో భక్తులు ఎక్కువసేపు వేచి ఉండకుండా విశ్రాంత గదులను ఏర్పాటు చేయడం సహా మొత్తం 14 అంశాలపై తీర్మానాలు చేశారు. ఈ పనులన్నింటినీ వీలైనంత త్వరగా అమలు చేసేందుకు శ్రీకాళహస్తి ఆలయ వర్గాలు చర్యలు చేపట్టాయి.ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యంత పవిత్రమైన శైవక్షేత్రాల్లో ఒకటిగా ఉన్న శ్రీకాళహస్తిలోని శ్రీకాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయాన్ని కాళా ఋషి నిర్మించాడని స్థల పురాణం వెల్లడిస్తోంది. ఈ ఆలయంలో సహజంగా ఏర్పడిన స్పటిక లింగం మరో ప్రత్యేకతగా నిలిచింది. దక్షిణ భారతదేశంలోని అత్యంత ముఖ్యమైన పుణ్యక్షేత్రాలలో ఒకటిగా శ్రీకాళహస్తి నిలుస్తోంది. రాహు-కేతు సర్పదోష నివారణకు ఈ ఆలయంలో ప్రత్యేకంగా పూజలు చేస్తారు

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి సదన్ పరిశీలించి పలు సూచనలు చేసిన మంత్రి అడ్లూరి

జగిత్యాల, ఏప్రిల్ 17 (భారత శక్తి ప్రతినిధి ):

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పని చేసే ప్రభుత్వమని గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం కాగితాలకు పరిమితమైన ప్రభుత్వమని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీ లక్ష్మీనరసింహ సదన్ ను మంత్రి లక్ష్మణ్ కుమార్ పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రూ. 5 కోట్ల అంచనాలతో ప్రారంభించిన శ్రీ లక్ష్మీనరసింహ సదన్ నిర్మాణానికి గత ప్రభుత్వం కేవలం కోటి రూపాయలు మాత్రమే నిధులు విడుదల చేసిందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే లక్ష్మీ నరసింహ సదన్ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించి రాష్ట్ర ముఖ్యమంత్రి  రేవంత్ రెడ్డి తో పాటు ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క చొరవతో నిధులు విడుదల చేయించినట్లు మంత్రి అడ్లూరి తెలిపారు.

శ్రీ లక్ష్మీ నరసింహ సదన్ నిర్మాణానికి గత ప్రభుత్వం రూ. కోటి విడుదల చేసే తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే శ్రీ లక్ష్మీనరసింహ సదన్ ను అందుబాటులోకి తీసుకురావడానికి రూ. 2.24కోట్లు విడుదల చేయించినట్లు మంత్రి తెలిపారు. కొత్తగా నిర్మించిన గదుల్లో ఫర్నిచర్ కోరకు రూపాయలు కోటి వరకు వెచ్చించినట్లు మంత్రి తెలిపారు.

సుదూర ప్రాంతాల నుండి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దైవదర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆరు వీఐపీ గదులతో



పాటు సామాన్య భక్తుల కోసం 60 గదులు అందుబాటులోకి తీసుకు వస్తున్నట్లు మంత్రి వివరించారు. శ్రీ లక్ష్మీ నరసింహ సదన్ మరింత ఆకర్షణీయంగా కనిపించడానికి అధికారులకు మంత్రి లక్ష్మణ్ కుమార్ పలు సూచనలు చేశారు.

శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి సదన్ పరిశుభ్రంగా ఉంచడానికి ప్రత్యేక ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ నియమించి పరిశుభ్రతను కాపాడాలని అధికారులకు సూచించారు. దేవాదాయ శాఖ అధికారులతో పాటు రెవెన్యూ అధికారులు వారంలో ఒకసారి సదన్ ను సందర్శించి పరిసరాల పరిశుభ్రత మౌలిక సదుపాయాల మెరుగుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ సంగనభట్ల దినేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వేముల రాజేష్ తో పాటు ధర్మపురి మున్సిపల్ కౌన్సిలర్లు, దేవాదాయ శాఖ ఇంజనీరింగ్ అధికారులు, ధర్మపురి మున్సిపల్ అధికారులతో పాటు రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

# డ్రగ్స్ సైబర్ నేరాలపై ఉక్కుపాదం మోపాలి: రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి

## --కరీంనగర్‌లో రోడ్డు భద్రతలపై పోలీసులతో సమీక్షా సమావేశం
## --ప్రతిభ కనబరిచిన అధికారులకు నగదు రివార్డుల ప్రధానం.

?కరీంనగర్ ప్రతినిధి, ఏప్రిల్ 17(భారత శక్తి):

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, తెలంగాణ పోలీసు శాఖ నిర్వహిస్తున్న "అరైవ్ - అలైవ్" రోడ్డు భద్రత వారోత్సవాల్లో పాల్గొనేందుకు రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి శుక్రవారం కరీంనగర్ విచ్చేశారు. రోడ్డు భద్రత అవగాహన సదస్సు అనంతరం, కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన పోలీసు అధికారులతో డీజీపీ మాట్లాడుతూ కరీంనగర్‌తో తనకున్న వ్యక్తిగత అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. గతంలో కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ప్రొబేషనరీ ఎస్‌హెచ్‌ఓగా పనిచేసిన రోజులను ఆయన నెమరువేసుకున్నారు.

సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలపై అప్రమత్తత:

మారుతున్న కాలానికి అనుగుణంగా నేరాల సరళి మారుతోందని, ప్రస్తుతం దేశవ్యాప్తంగా సైబర్ క్రైమ్ మరియు మాదక ద్రవ్యాల దుర్వినియోగం పెను సవాలుగా మారాయని డీజీపీ ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 'మెటా ఫండ్', 'క్రిప్టో కరెన్సీ' వంటి నేరాలు ఇక్కడి నుండే జరిగాయని గుర్తు చేస్తూ, ఇలాంటి ఎమర్జింగ్ క్రైమ్స్‌ను ఎదుర్కోవడానికి పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. సాంకేతికతలో వస్తున్న మార్పులకు అనుగుణంగా పోలీసులు తమ నైపుణ్యాలను, నిరంతరం అభివృద్ధి చేసుకోవాలని ఆయన సూచించారు.

పీపీటీ ద్వారా నేరాల సమీక్ష



కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం గారు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా జిల్లాలోని శాంతి భద్రతల పరిస్థితిని, నేరాల తీరుతెన్నులను డీజీపీకి వివరించారు. కమిషనరేట్ పరిధిలో తీసుకుంటున్న భద్రతా చర్యలను డీజీపీ అభినందించారు.

కమిషనరేట్ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన పలు కేసులలో అత్యంత ప్రతిభ కనబరిచి, నిందితులను గుర్తించి శిక్షలు పడేలా చేసిన పోలీసు అధికారులను, సిబ్బందిని డీజీపీ ప్రత్యేకంగా అభినందించారు. నగదు రివార్డులను అందజేస్తూ, భవిష్యత్తులో ఇదే స్ఫూర్తితో పనిచేయాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు ఉన్నతాధికారులు, ఏసీపీలు, సీఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ యూనివర్సిటీ పాలకమండలి సభ్యునిగా మహమ్మద్ ఘాజి నియామకం

కామారెడ్డి (భారత శక్తి ప్రతినిధి) ఏప్రిల్ 17: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలకు పాలకమండలి (ఈసీ) సభ్యులను నియమిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది.ఈ మేరకు రాష్ట్ర గవర్నర్ పేరుతో ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ యోగిత రాణ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం కామారెడ్డి జిల్లాకు చెందిన మహమ్మద్ ఘాజి ని తెలంగాణ యూనివర్సిటీ పాలకమండలి సభ్యునిగా నియమించారు.ఈ సందర్భంగా కామారెడ్డి నియోజకవర్గ కార్యాలయంలో గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మహమ్మద్ ఘాజిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మద్ది చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లాకు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మహమ్మద్ ఘాజి నియామకం జిల్లా విద్య అభివృద్ధికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకట్రావు,



కార్యాలయ కార్యదర్శి లక్కపత్తిని గంగాధర్, అంకం రాజు, సంతోష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరాలపై రేగొండ పోలీసుల మెరుపు దాడి

రేగొండ, ఏప్రిల్ 17 (భారత శక్తి): పక్కా సమాచారంతో రేగొండ పోలీసులు శుక్రవారం దమ్మన్నపేట గ్రామంలో అక్రమ గుడుంబా తయారీ స్థావరాలపై ఆకస్మిక మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఐలు శ్రీనివాస్ నివాసంలో సుమారు 4 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన గుడుంబాను నిబంధనల ప్రకారం సీజ్ చేసి, నిందితుడు ఐలు శ్రీనివాస్‌పై సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేసినట్లు రేగొండ ఎస్సై డి. సుధాకర్ తెలిపారు.

ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, గుడుంబా తయారీ, నిల్వ, రవాణా మరియు విక్రయం పూర్తిగా నిషేధితమని, ఇలాంటి అక్రమ కార్యకలాపాలలో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.గుడుంబా వినియోగం ఆరోగ్యానికి తీవ్ర హానికరమని, ప్రజలు ఇటువంటి మద్యానికి దూరంగా ఉండాలని సూచించారు.అలాగే గ్రామ ప్రజలు చట్టవ్యతిరేక కార్యకలాపాలపై సమాచారం ఉంటే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేసి పోలీసులకు సహకరించాలని కోరారు.

# పంచాయతీరాజ్ చట్టంలో నిబంధనలకు లోబడి గ్రామ పాలన కొనసాగాలి

## -ప్రతి సర్పంచ్ గ్రామానికి పరిపాలకుడిగా వ్యవహరించాలి
## -సమ్మర్ యాక్షన్ ప్లాన్ తో గ్రామాలలో త్రాగునీటిసమస్యలను నిర్మూలించాలి
## -మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ (భారత శక్తి) ఏప్రిల్17:

పంచాయతీరాజ్ చట్టంలో నిబంధనలకు లోబడి గ్రామ పాలన కొనసాగాలని ప్రతి సర్పంచ్ గ్రామానికి లీడర్ గా వ్యవహరించాలని సమ్మర్ యాక్షన్ ప్లాన్ ద్వారా గ్రామాలలో నీటి ఎద్దడి నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పేర్కొన్నారు.

శుక్రవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు, ఎంపీఓలు, కంప్యూటర్ ఆపరేటర్లకు 15 ఆర్థిక సంఘం నిధుల వినియోగం పై వర్క్ షాప్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో 15 వ ఆర్థిక సంఘం నిధులు సక్రమంగా వినియోగించి గ్రామా అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలన్నారు. జిల్లాలోని గ్రామపంచాయతీలు మోడల్ గా తీర్చిదిద్దాలని, గ్రామాలలో అన్ని రకాల మౌలిక వసతులపై దృష్టి సారించాలన్నారు, అంగన్వాడీ బిల్డింగ్స్,జిపి బిల్డింగ్స్ లేని గ్రామాలకు నూతన బిల్డింగ్స్ ఏర్పాటు చేసుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రత్యేక అధికారి, పంచాయతీ సెక్రెటరీ సర్పంచ్ సమన్వయంతో గ్రామ పంచాయతీలో పనులు సవ్యంగా నడవాలన్నారు. గ్రామాల్లో సమస్యలు లేకుండా తక్షణ



చర్యలు తీసుకోవాలని 15 ఆర్థిక సంఘం నిధులను అన్ని గ్రామాలకు ప్రభుత్వం అందించిందని,వాటితో గ్రామాల్లో సమస్యలు లేకుండా ఇతర శాఖల అధికారుల సమన్వయంతో పని చేయాలన్నారు. నిధుల వినియోగం లో అక్రమాలకు తావులేదన్నారు.నిధులు సక్రమంగా వినియోగించక పోతే,అక్రమాలు జరిగితే సర్పంచ్,కార్యదర్శుల పై చర్యలకు వెనకాడబోమని హెచ్చరించారు.గ్రామాల్లో త్రాగు నీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ ఆకారి యాదయ్య ఈ ఈ మిషన్ భగీరథ ఇంట్రా సంపత్ కుమార్,గ్రిడ్ డి.ఈ నాగభూషణం, డిఎల్పిఓలుసాయి బాబు, తిరుపతి రెడ్డి ,అధికారులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పురుషుల్లో రొమ్ము క్యాన్సర్

హైదరాబాద్, భారతశక్తి ప్రతినిధి, ఏప్రిల్ 17 :

ప్రపంచవ్యాప్తంగా ఏటా కోటి మందిని క్యాన్సర్ మహమ్మారి బలిగొంటుండగా.. పురుషుల్లోనూ రొమ్ము క్యాన్సర్ వేగంగా విస్తరిస్తోంది. రొమ్ము క్యాన్సర్ కేవలం మహిళలకే వస్తుందన్న అపోహ వల్ల పురుషులు లక్షణాలను గుర్తించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఫలితంగా 87 శాతం కేసులు చివరి దశలో బయటపడుతున్నాయని సనత్‌నగర్ ఈఎస్‌ఐసీ అధ్యయనం వెల్లడించింది. ప్రారంభ దశలో గుర్తిస్తే నయం చేయగలిగే ఈ వ్యాధిని అవగాహన లోపం వల్ల ప్రాణాంతకంగా మార్చుకుంటున్నారని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.ప్రపంచాన్ని శరవేగంగా కబళిస్తున్న వ్యాధుల్లో క్యాన్సర్ ఒకటి. ప్రపంచ వ్యాప్తంగా ఏటా దాదాపు కోటి మందికిపైగా ప్రాణాలు కోల్పోతున్నారు. మన దేశంలోనూ లక్షల సంఖ్యలో కొత్త కేసులు వెలుగు చూస్తున్నాయి. ఒకసారి క్యాన్సర్ బారిన పడితే బయటపడడం చాలా కష్టం. చికిత్స తీసుకుంటూనే మరెన్నో జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. ఇక రొమ్ము క్యాన్సర్ అనగానే కేవలం మహిళలకు మాత్రమే వచ్చే వ్యాధిగా సమాజంలో ఒక బలమైన ముద్ర ఉంది. కానీ, పురుషుల్లో కూడా ఈ వ్యాధి ప్రబలుతోందని, అది కూడా ప్రాణాంతకమైన చివరి దశలో బయటపడుతోందని తాజా అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. హైదరాబాద్ నగరంలోని సనత్‌నగర్ ఈఎస్‌ఐసీ మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్ 2019 నుంచి 2025 మధ్య కాలంలో నిర్వహించిన ఒక ప్రత్యేక అధ్యయనంలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి.ఈఎస్‌ఐసీ అధ్యయనంలో పాల్గొన్న 15 మంది రోగుల డేటాను విశ్లేషించగా.. అందులో 60 శాతం మంది థర్డ్ స్టేజ్‌లో, 26.7 శాతం మంది ఫోర్త్ స్టేజ్‌లో ఉన్నప్పుడు మొదటిసారి డాక్టర్‌ను సంప్రదించారు. అంటే సుమారు 87 శాతం మందిలో క్యాన్సర్ శరీరం అంతటా వ్యాపించిన తర్వాతే చికిత్స ప్రారంభమైంది. లక్షణాలు కనిపించినప్పటి నుంచి వ్యాధి నిర్ధారణ అయ్యే వరకు సగటున ఆరు నెలల జాప్యం జరుగుతోందని డాక్టర్లు గుర్తించారు. అధ్యయనంలో పాల్గొన్న రోగులలో చాలా మందికి చనుమొన వెనుక గడ్డలు, చర్మం మె?ద్దుబారటం,

చనుమొన లోపలికి కుంచించుకుపోవడం వంటి లక్షణాలు కనిపించాయి. ఇద్దరు రోగులలోనైతే వ్యాధి తీవ్రత పెరిగి పుండ్లు కూడా పడ్డాయి. ఇటువంటి లక్షణాలు ఉంటే నిర్లక్ష్యం చేయవద్దని డాక్టర్లు సూచిస్తున్నారు.

ఈఎస్‌ఐసీ ఆంకాలజీ విభాగం హెడ్ డాక్టర్ గుమ్డల్ విశేష్ మాట్లాడుతూ.. ఆయా రోగుల్లో ఎవరికీ ఫ్యామిలీలో క్యాన్సర్ హిస్టరీ, హార్మోన్ల సమస్యలు వంటి ముందస్తు ముప్పు కారకాలు లేవని చెప్పారు. పురుషుల్లో ఈ వ్యాధి అరుదు కావడంతో.. ప్రారంభ లక్షణాలను తప్పుగా అర్థం చేసుకోవడమే ఈ జాప్యానికి కారణమని అంటున్నారు. ఇక 2025లో జరిగిన ఫాలోఅప్ ప్రకారం.. 60 శాతం మంది రోగులు ప్రస్తుతం చికిత్స తీసుకుంటున్నారు. ఇద్దరు వ్యాధి తీవ్రతతో మరణించగా.. 26.7 శాతం మంది చికిత్స ఆపేశారు.

# శివుడే లేడని చెప్పే చిన్నజీయర్ నీకులం ఏది, నీలాంటి వారి వల్లనే హిందుత్వం ప్రశ్నార్థకంగా మారింది : ధూప దీప నైవేద్య అర్చక సంఘ ప్రతినిధి శీర్లవంచ కృష్ణమాచర్యులు

కామారెడ్డి (భారత శక్తి ప్రతినిధి) ఏప్రిల్ 17: మన భారతదేశంలో శివుడిని దేవుడుగా కొలిచి ఆరాధించే వారు ఎక్కువగా ఉన్నారని అలాంటి దేవ దేవుడు శివుడుని శివుడు లేడని ఒక డిబేట్లో చిన్న జీయర్ స్వామి అనడం హాస్యాస్పదం అని అన్నారు. చిన్న జీయర్ స్వామి నీ కులం ఏది అని ధూప దీప నైవేద్య అర్చక సంఘ ప్రతినిధి శీర్లవంచ కృష్ణమాచార్యులు ప్రశ్నించారు. చిన్న జీయర్ పాపులర్ ఫిగర్ కానీ నేడు గ్రాఫ్ పడిపోయిందని ఎందుకంటే సర్వం సృష్టికర్త అయిన శివున్ని ద్వేషిస్తున్న మీరు నేనే దేవున్ని అని చెప్పుకుంటున్న దైవానికి ఉండాల్సిన జ్ఞానం మీకు ఎక్కడ ఉంది అని నిలదీశారు. శివద్వేషి అయిన మీరు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అని హెచ్చరించారు. గతంలో కొందరు ఏడుకొండల నుండి కొన్ని కొండలు తీసేస్తాననీ ప్రగల్భాలు పలుకుతే ఆకొండలకు గుద్దుకొని తునా తునకలై కనుమరుగయ్యారని తెలిపారు. నీకు రాజకీయం ఎందుకు హిందువులలో ఇప్పుడిప్పుడే చిగురిస్తున్న హిందుత్వాన్ని మీరు వెలుగునిస్తారా, చీడపురుగులవుతారా, అని ప్రశ్నించారు. స్మశానము ఎక్కడ ఉంటే అక్కడ శివుడు అక్కడనే ఉంటారని అన్నారు. మరి మా మెడలో శివలింగ ధారణ ఉంటుంది లింగ ధారణ చేసుకున్న వారి యొక్క శరీరం స్మశానంతో సమానమా , మరలాగైతే మీరు ఈ భూమ్మీద ఏ స్మశానానికి వెళ్లకుండా ఉంటారా నిజంగా మీరు శరీరంతో కైలాసానికి వెళ్తారా చెప్పండి, ఒకసారి వెళ్లి రండి అప్పుడు మిమ్మల్ని పాదపూజ చేసి తల మీద ప్రోక్షణ చేసుకుంటాం అని సవాలు విసిరారు. నీకు ఉండే అహంకారం ఇంత అంత కాదు ఒకరోజు ఆదిశంకరులే లేరని అంటారు, ఆయన ఏం చేయలేరు అంటారు, మరి మీలాగా వేలకోట్లు పోగు చేసుకుంటే మహానుభావులు అయితారేమో అనుకుంటే ఆయన లక్షల కోట్లు చేసుకునే అంత మహానుభావుడు ఏం ఆశించకుండా ప్రపంచానికి శివ కేశవులు ఒక్కరే అని తెలియజేశారు. మీరేమో వెయ్యి కోట్లు వెనకేసుకొని ధనమధంతో మాట్లాడుతున్నారనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. అవసరం అనుకుంటే ఎక్కడైనా శివ భక్తులు అందరమూ మీతో చర్చించడానికి సిద్ధంగా ఉన్నాం,ఛండాల కులం ఏదిలేదు కేవలం వృత్తి ఆధారంగా కులం అనిచెప్పు కుంటున్న? వాళ్ళు ఇప్పుడు మార్కెట్లో ఉన్నటువంటి బ్రాహ్మణులుగా చెప్పుకొని చలామణి అవుతున్న అందరూ కూడా చండాలులే అని అన్నారు.ఈ చండాల అనే పదం కూడా మీరు సృష్టించిందే,ఇప్పుడు విచిత్రం ఏంటంటే ఆ వర్గంలో పుట్టిన మీరు వేషము మార్చుకొని బ్రాహ్మణులు అని చెప్పుకుంటున్నారు. నిజానికి మీరు వాళ్ళ చుట్టాలు, దాయాదులే. మీరంతా వశిష్ట అరుంధతి సంతానమే కదా. పరాశరుని గోత్రం చెప్పుకునే వాళ్లే కదా, ఇంకా జంబుకా, శౌనకా మండూకా, గౌతమ, శుఖ, శృంగముని మొదలైన వాళ్లంతా మీ గోత్ర పురుషులే కదా, పరాషరులు ఎవరో మీకు తెలును నా చేత ఎందుకు చేప్పిస్తారు అని తెలిపారు.దేవతలకు వేశ్య అయినటువంటి ఊర్వశీ కొడుకు వశిష్ఠుడు, పాపం ఈయన యొక్క తండ్రి పేరు ఎలా చెప్పగలడు? ఈయన మాతంగ ముని యొక్క పుత్రిక అరుంధతి అనే మాదిగ స్త్రీని వివాహం చేసుకున్నాడు,ఆవిడ మహా పతివ్రతగా దేవతలనే శాసించినట్లుగా పురాణాల్లో మరళా మీరే వ్రాశారు, అనగా మీ పూర్వీకులు వ్రాశారు. మరి మాదిగ అమ్మాయికి వేశ్య కొడుకుకి పుట్టిన మీరు ఎలా బ్రాహ్మణులయ్యారు అని ప్రశ్నించారు.మా జోలికి రాకపోతే మీ రహస్యాలు ఎప్పుడును వేము చెప్పకపోయేవారము. కానీ మీరు మమ్మల్ని రెచ్చగొడుతున్నారు.

కుమ్మరి, వడ్రంగి,కంచరి,శిల్పి, కంసాలి, అని వృత్తి పేర్లు వాడుతూ, వైదిక బ్రాహ్మణులు, సనాతన బ్రాహ్మణులు, దేవ బ్రాహ్మణులు, శిల్పి బ్రాహ్మణులు, పౌరషేయ బ్రాహ్మణులు, అని వేదములు చేత కీర్తింపబడుతూ ఉన్న విశ్వకర్మ వంశ బ్రాహ్మణులను మీరు ఈ విధంగా అవమాన పరుసత్తా రెచ్చగొట్టినందుకు మీ యొక్క జన్మ రహస్యం మేము చెప్పవలసి వచ్చింది. ఇది కేవలం మనుషుల ద్వారా మీయొక్క ఆవిర్భావం అనుకుంటే ఇక్కడితో ఆగదు. మీ పూర్వీకులు పశుపక్షాదుల్ని సరీసృపాలను కూడా విడిచిపెట్టలేదు. ఆ విధంగా పుట్టిన ఇటువంటి సంతానం కూడా మీకు గోత్రపురుషులే, ఉదాహరణకు కుందేలుకు పుట్టినవాడు, జింకకు పుట్టినవాడు, కప్పకు పుట్టినవాడు, చిలుకకు పుట్టినవాడు, నక్కకు, కుక్కకు పుట్టిన వాళ్లంతా మీకు గోత్రపురుషులే. ఈ విషయంలో నీకు ఏదైనా అనుమానం ఉంటే వజ్రసూచి ఉపనిషత్తు చదువుకో, ఇటువంటి జన్మ కలిగిన మీరు ఎట్లా బ్రాహ్మణులయ్యారు? పురుష సూక్తం ప్రకారం అందులో వర్ణించిన చతుర్వర్ణాలలో మొదటి వర్ణమైన విశ్వ బ్రాహ్మణులము మేమే. దేవతలకు గురువైన బృహస్పతి మా వాడే దేవతల పురోహితులు విశ్వరూప ఆచార్యులు మా వాడే , శుక్రాచార్యులు మా వాడే, కాశ్యప భృగువు అంగీరస అధర్వణులు వీరంతా పరమాత్మ విశ్వకర్మ యొక్క సంతానమే ఆయన సృష్టియే ఈ దేవతలందరునూ కనుక ఆ విశ్వకర్మ ముఖాల నుంచి పుట్టినటువంటి మేము మా రక్తములో దేవతల అనువంశికత అనగా డిఎన్ఏ కలిగి ఉన్న వాళ్ళం అని అన్నారు. అందుకే మమ్మల్ని దేవబ్రాహ్మణులు అని కూడా అంటారు. ఈ విషయంలో నీకేమైనా సందేహాలు ఉంటే డిబేటింగ్ ఏర్పాటు చేయ్ వచ్చి నిరూపిస్తానని సవాలు విసిరారు.ఈ ఆధునిక కాలంలో కూడా మీ కట్టుకథలు ప్రజలు నమ్ముతారని అనుకుంటున్నారా,ప్రజలకు సాక్ష్యం కావాలి, ఆధారాలు కావాలి, మీ యొక్క కల్పిత కట్టుకథలు నమ్మే రోజులు మారిపోయాయని విశ్వజ్యోతిర్లింగ పీఠాది పతి శిష్యులు, శీర్లవంచ కృష్ణ మాచార్యులు తెలిపారు.

# హక్కుల కోసం గర్జించిన ఉద్యోగులు జిల్లా జెఏసి పిలుపుతో కదిలిన ఉద్యోగులు

## నినాదాలతో దద్దరిల్లిన కలెక్టరేట్ పరిష్కరించకుంటే ఉద్యమం అగదన్న దారం

కరీంనగర్ ప్రతినిధి, ఏప్రిల్ 17(భారత శక్తి):

రాజ్యాంగ బద్ధంగా ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన హక్కుల కోసం మండుటెండలో గర్జించిన ఉద్యోగులుఎంప్లాయిస్ జే ఏ సి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు జిల్లా జే ఎ సి అధ్వర్యంలో బోజన విరామ సమయంలో నిర్వహించిన నల్ల బ్యాడ్జిల ధర్నాకు ఉద్యోగులు కదం తొక్కి నినదించారు. ఉద్యోగుల నినాదాలతో కరీంనగర్ కలెక్టరేట్ దద్దరిల్లిపోయింది.ఉద్యోగుల దీర్ఘకాలిక



సమస్యల పరిష్కారం కోసం గురువారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గెజిటెడ్ అధికారులు, పెన్షనర్లు, నాలుగో తరగతి ఉద్యోగులు, డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరినీ ఎండగట్టారు.

ఈ సందర్భంగా జేపీసీ చైర్మన్ మాట్లాడుతూ డీఏలు, పీఆర్సీ, పెండింగ్ బిల్లులు సరెండర్ లీవ్ మెడికల్ బిల్లులు ఇన్సూరెన్స్ బిల్లులు జిపిఎఫ్ వంటి రాజ్యాంగబద్ధ హక్కులను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. 01/07/2023 నుండి అమలు కావాల్సిన పీఆర్సీ ఇప్పటికీ అమలు కాకపోవడం, ఐదు డీఏలు పెండింగ్‌లో ఉండటం ఉద్యోగులపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నదని తెలిపారు.

"మా రక్తపు చుక్కలను చెమట చుక్కలుగా మార్చి, ప్రతి నెల పైసా పైసా ప్రోగుదీసి ప్రభుత్వం వద్ద దాచుకుంటే... ఆ డబ్బులు మా పిల్లల పెళ్లిళ్ల కోసం, సొంత ఇల్లు నిర్మాణం కోసం, చేసిన అప్పులు తీర్చడానికి, ఆరోగ్య అత్యవసరాల కోసం ఉపయోగపడాలనేది మా ఆశ. అయిన దాచుకున్న డబ్బుల కోసం మేమే రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేయాల్సిన పరిస్థితి రావడం చాలా బాధాకరం. మేము ఎవరిని ఉచితాలు కోరడం లేదు. ఎవరి దయాదాక్షిణ్యాలు కాదు, మాకు రాజ్యాంగబద్ధంగా రావాల్సిన హక్కులనీ ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఓపిఎస్ పునరుద్ధరణ, హెల్త్ కార్డు అమలు, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ వంటి అంశాల్లో ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం జేపీసీ నాయకులు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాకు వినతి పత్రం సమర్పించగా, దాన్ని ప్రభుత్వానికి పంపిస్తామని ఆమె హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ మడిపల్లి కాళిచరణ్, నాయకులు కటకం రమేష్, పేంద్యల కేశవ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, తిరుపతిరావు, జావిద్, రామ్మోహన్, ఆదేపు శ్రీనివాస్, కోట శ్యాం కుమార్, రేకం శంకర్, జయపాల్ రెడ్డి, సుంకిశాల ప్రభాకర్ రావు, చకినాల రామ్మోహన్, జాలి మహేందర్ రెడ్డి, చంద్రమౌళి, చింతపల్లి అశోకరావు, గోనె శ్రీనివాస్, ఎండి సలీం, దోనికేన సునీల్ కుమార్, చంద్రశేఖర్, ఆంజనేయరావు, సత్యనారాయణ రెడ్డి, గడ్డం సుధాకర్, డా. అరవింద్ రెడ్డి, సర్దార్ హర్మిందర్ సింగ్, కిరణ్ కుమార్, శారద, సునీత, సబిత, కోట రామస్వామి, శంకర్, గూడ ప్రభాకర్ రెడ్డి, రాగి శ్రీనివాస్, రమేష్ గౌడ్, ప్రసాద్ రెడ్డి, జలాలోద్దీన్ అక్బర్, శైలజ, వీణ, సుస్మిత, మారుపాక రాజేష్, భరద్వాజ్, పూలు కిషన్, వాస్తవి గౌడ్, కోమ్మెర శ్రీనివాసరెడ్డి, విజయ్ కుమార్, వెలిచాల సుమంతరావు, అజ్గర్ అలి, లవ కుమార్, కమలాకర్, కరుణాకర్, నగేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ట్రాఫిక్ రూల్స్ ని పాటిద్దాం. రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం

## రోడ్ సేఫ్టీ ప్రోగ్రాం -- 5వ రోజు హైలెట్స్ పట్టణ సీఐ సాయికుమార్.

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 17 (భారత శక్తి): భైంసా

భైంసా పట్టణంలో నిర్వహిస్తున్న Arrive Alive" రోడ్ సేఫ్టీ ప్రోగ్రాం 5వ రోజు సందర్భంగా, గవర్నమెంట్ హాస్పిటల్‌లో విస్తృత అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.

ఈ కార్యక్రమం భైంసా టౌన్ ఇన్స్పెక్టర్ ు. సాయి కుమార్ ఆధ్వర్యంలో జరిగింది.

ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం -- రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం

పట్టణంలో నిర్వహిస్తున్న రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం ఐదవ రోజు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పట్టణ సీఐ సాయికుమార్ ఆధ్వర్యంలో ప్రజలకు ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ యు కాశీనాథ్ మరియు డాక్టర్ విజయానంద్ పాల్గొని రోడ్డు ప్రమాదాల వల్ల కలిగే ప్రాణనష్టం, గాయాలు, వాటి ప్రభావాలపై వివరించారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ ఉపయోగించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని ప్రత్యేకంగా సూచించారు.

సీఐ సాయికుమార్ మాట్లాడుతూ, ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. అలాగే యువతలో రోడ్డు భద్రతపై బాధ్యత పెంపొందించాలని కోరారు.

వైద్యులు మాట్లాడుతూ, ప్రమాదాల సమయంలో తక్షణ చికిత్స ఎంత ముఖ్యమో వివరించి, ప్రజలు జాగ్రత్తగా డ్రైవ్ చేయడం ద్వారా ప్రమాదాలను పూర్తిగా తగ్గించవచ్చని చెప్పారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, విద్యార్థులు పాల్గొని ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని ప్రతిజ్ఞ చేశారు.

ముగింపు:




రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత. ట్రాఫిక్ రూల్స్ పాటించడం ద్వారా మన ప్రాణాలను, ఇతరుల ప్రాణాలను కాపాడుకోవచ్చు. అని డాక్టర్ విజయనంద్ అన్నారు.

ప్రధాన అంశాలు:

-అంబులెన్స్ సిబ్బందికి ఎమర్జెన్సీ రెస్పాన్స్ పై శిక్షణ

-CPR మరియు First Aid పై అవగాహన

- ఫైర్ డిపార్ట్‌మెంట్ సిబ్బందికి అత్యవసర పరిస్థితుల్లో స్పందన మార్గాలు

- రోడ్డు భద్రత నియమాలను తప్పకుండా పాటిస్తామని ప్రమాణం చేయించడం

- అత్యవసర అవగాహన అంశాలు:

100 / 112 అత్యవసర నంబర్ల వినియోగం

CPR & First Aid అవసరం

రోడ్ సేఫ్టీ సందేశాలు:

సీట్ బెల్ట్ తప్పనిసరి,ఓవర్ స్పీడ్ నియంత్రణ,డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రమాదాలపై కుటుంబాలు వీధిన పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పైసా ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ యు కాశీనాథ్, చిన్నపిల్లల డాక్టర్ విజయానంద్,హాస్పిటల్ సిబ్బంది,అంబులెన్స్ డ్రైవర్లు,ఫైర్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది,ఆటో డ్రైవర్లు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంబటి అనుదీప్ హత్య పై విచారణ అధికారిగా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన పెదవేగి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్

ఏలూరు, భారత శక్తి ప్రతినిధి, ఏప్రిల్ 17:

అంబటి అనుదీప్ హత్య పై విచారణ అధికారిగా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన పెదవేగి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ ను శుక్రవారం ఏలూరు లో వారి కార్యాలయం లో రాష్ట్ర కాపు జే ఏ సి అధ్యక్షులు చందు జనార్దన్ కలిశారు.విచారణ త్వరిత గతిన పూర్తి చేయాలని దోషులను వెంటనే అరెస్ట్ చేయాలని చందు జనార్ధన్ డిమాండ్ చేశారు.అనంతరం చందు జనార్దన్ మాట్లాడుతూ అంబటి అనుదీప్ ను చంపుతామంటూ ఇంటికి వచ్చి బెదిరించిన వారిని ఇప్పటివరకు అరెస్ట్ చేయకపోవడం ,సంఘటన జరిగిన నాటినుండి నేటి వరకు అనేక అనుమానాలు ఉన్నదృష్ట్యా అవి నివృత్తి జరిగే పరిస్థితి లేదని అన్నారు.వీటన్నిటి దృష్ట్యా ఆదివారం సాయంత్రం చట్రాయ్ లో దివంగత అంబటి అనుదీప్ నివాసం లో సమావేశం అయి కార్యాచరణ పై నిర్ణయం తీసుకోనున్నట్లు చందు జనార్దన్ ప్రకటించారు.ఈ కార్యక్రమం లో చట్రాయ్ జనసేన నాయకులు తుమ్మల జగన్,అనుదీప్ తండ్రి అంబటి గోపి,జే ఏ సి నాయకులు ఏ వి శ్రీనువాస్ ,జగదీష్ ,కొడవకొల్లు సాగర్,శ్రీనివాస్,చట్రాయ్ యువ నాయకత్వం పాల్గొన్నారు.

# అమృత్ పథకంలో... పైప్‌లైన్ దందా..?

## నగర ప్రజల దాహంతో ఆటలాడితే సహించం. కరీంనగర్ మాజీ మేయర్ రవీందర్ సింగ్ ఆరోపణ

కరీంనగర్ ప్రతినిధి, ఏప్రిల్ 17(భారత శక్తి):

నగర కార్పొరేషన్ పరిధిలో తాగునీటి సమస్యలు రోజు రోజుకూ తీవ్రరూపం దాల్చుతుండగా, పాత డివిజన్లతో పాటు ఇటీవల విలీనమైన డివిజన్లలో పరిస్థితి దయనీయంగా మారిందని మాజీ మేయర్, రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, 58వ డివిజన్ కార్పొరేటర్ సర్దార్ రవీందర్ సింగ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నగర ప్రజల ప్రాథమిక హక్కైన తాగునీటినిన సమయానికి అందించలేకపోతున్న , అమృత్ పథకం పేరుతో కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడుతున్నారని విమర్శించారు.



తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టితో మిషన్ భగీరథ పథకాన్ని తీసుకువచ్చి ఇంటింటికీ మంచినీరు అందించే విధంగా భారీ మౌలిక వసతులు ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. తాను మేయర్‌గా ఉన్న సమయంలోనే ఒకే రోజు 10 వేలకుపైగా నల్ల కనెక్షన్లు ఇచ్చి నగర చరిత్రలో కొత్త అధ్యాయం సృష్టించామని తెలిపారు. తీగలగుట్టపల్లి, ఆరేపల్లి, రేకుర్తి, పద్మానగర్, వల్లంపహాడ్, సీతారాంపూర్, బొమ్మకల్, గోపాలపూర్, దుర్షేడ్, చింతకుంట, మల్కాపూర్ వంటి విలీన డివిజన్లలో ఇప్పటికే పైప్‌లైన్లు, ఓహెచ్ఎస్ఆర్‌లు నిర్మించి నీటి సరఫరా బలోపేతం చేసిన విషయాన్ని గుర్తుచేశారు.

అమృత్ పథకంలో భాగంగా పైపులు వేసేందుకు తవ్వుతూ డబ్బులు కాజేస్తున్నారని ఆరోపించారు. జిల్లాలో 3 లక్షల 76 వేల పైపులైన్లు ఉన్నాయని, జవీ బంధువులు కాంట్రాక్టర్గా ఉండడంతో ఏమీ మాట్లాడకుండా డబ్బులు కాజేసేందుకు కుట్రలు చేస్తున్నారనీ ఆరోపించారు. ప్రస్తుతం అదే ప్రాంతాల్లో మళ్లీ పైప్‌లైన్ పేరుతో రోడ్లను తవ్వి, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ కోట్ల రూపాయల పనులు చూపించడం వెనుక భారీ అవినీతి దాగి ఉందని వివరించారు. "మిషన్ భగీరథ కింద ఇప్పటికే ఉన్న పైప్‌లైన్‌ను పక్కనబెట్టి మళ్లీ కొత్తగా పైప్‌లైన్ వేయడం అభివృద్ధి కాదని, బహిరంగ దోపిడీ" అని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన అమృత్ పథకం +.ా. 762ను ప్రస్తావిస్తూ, రూ.16 కోట్ల 77 లక్షల పనులపై పూర్తి వివరాలు ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. "కొద్దిగా తవ్వి, పూర్తిగా పనులు చేసినట్లు రికార్డులు సృష్టించడం... పాత పైప్‌లైన్లను కొత్తగా చూపించడం... ఇదంతా ప్రజల కళ్లకు గంతలు కట్టే కుట్ర చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. కాంట్రాక్టర్లు, అధికారులు కుమ్మక్కై టెండర్ల పేరుతో నగర ప్రజల కష్టార్జిత డబ్బును దోచుకుంటున్నారని తీవ్రంగా మండిపడ్డారు. కరీంనగర్ నగరానికి సంబంధించిన టెండర్లు వరంగల్ జిల్లాలోని సూపరిండెంట్ ఆఫ్ ఇంజనీర్ కార్యాలయంలో నిర్వహించడం ఏమిటని ప్రశ్నించారు. నగరంలో రోజుకు రావాల్సిన తాగునీరు రెండు రోజులకు ఒకసారి, అది కేవలం 20 నిమిషాల పాటు మాత్రమే అందుతుండటం పాలన వైఫల్యం బహిర్గతం అవుతుందన్నారు. మానేరు డ్యామ్‌లో నీటి మట్టం 5 టీఎంసీలకు దిగువకు పడిపోతున్నా, ముందస్తు చర్యలు లేకపోవడం అధికారుల నిర్లక్ష్యాన్ని నిదర్శనం అన్నారు. మిషన్ భగీరథకు ఇప్పటికే ఇంటర్ కనెక్షన్ ఉన్నా దాన్ని వినియోగించకుండా, కొత్త పనుల పేరుతో నిధులు ఖర్చు చేయడం వెనుక అసలు ఉద్దేశ్యం ఏమిటి? అని ప్రశ్నించారు. "ప్రజలు చెల్లించే ప్రతి రూపాయి పన్ను పవిత్రమైనది. ఆ డబ్బును దుర్వినియోగం చేసే హక్కు ఎవరికీ లేదు. నగర ప్రజల దాహంతో ఆటలాడితే మేము చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

ఇకపై నగరంలో ఎక్కడైనా అవినీతి, అక్రమాలు చోటుచేసుకుంటే వాటిని ఆధారాలతో సహా బయటపెట్టి బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు నిరంతర పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

కేంద్ర మంత్రి , కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ , జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ వెంటనే జోక్యం చేసుకుని సమగ్ర విచారణ జరిపి, అవినీతి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నగర ప్రజలను అప్రమత్తం చేస్తూ, "మీ హక్కుల కోసం మీరు ప్రశ్నించాలి. మీ సమస్యలపై మేము మీతోనే ఉంటాం ఒక్క ఇంచ్ ప్రభుత్వ డబ్బు దుర్వినియోగం అయినా ఊరుకోం కరీంనగర్ ప్రజల కోసం చివరి వరకు పోరాడతాం" అంటూ రవీందర్ సింగ్ భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ జక్కని ఉమాపతి, నాయకులు మైకెల్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి : జైళ్ల శాఖ డీజి సౌమ్య మిశ్రా




సూర్యాపేట(భారత శక్తి) ఏప్రిల్ 17: అజాగ్రత్తగా ప్రయానంతో ప్రాణాలకు ముప్పు

రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్యమిశ్రా పిలుపునిచ్చారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అరైవ్ అలైవ్ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ముందుగా స్థానిక కల్నల్ సంతోష్ బాబు చౌరస్తా నుండి రోడ్డు భద్రత పై నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పిల్లలమర్రి వద్ద బ్లాక్ స్పాట్స్ లను పరిశీలించిన తదుపరి రుద్ర0గి కన్వెన్షన్ హాల్ నందు పోలీస్ శాఖ ఆద్వర్యంలో విద్యార్దులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో కోదాడ శాసన సభ్యురాలు నలమద పద్మావతి రెడ్డి, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ కె. నరసింహ కలిసి పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఏడాది రోడ్డు ప్రమాదలతో ఎంతో మంది ప్రాణాలను కోల్పోతున్నారని, ఈ నేపద్యంలో రోడ్డు భద్రత ను గుర్తించి తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యత కల్పిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణ కొరకై అవగాహన కార్యక్రమాలను చేపట్టిందని తెలిపారు. రోడ్డు మీద అజాగ్రత్తగా ప్రయాణం చేస్తే ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉందని, ఓవర్ స్పీడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయడం, సిట్ బెల్ట్ లేకుండా నిర్లక్ష్యంగా వాహనాలను నడపడంతో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని, దేశంలో 2023లో రోడ్డు ప్రమాదలలో 4.5లక్షల మంది మృత్యువాత పడ్డారని వివరించారు. ముఖ్యంగా యువత ఓవర్ స్పీడ్ తో వాహనాలను నడుపుతూ ప్రమాదలకు గురవుతున్నారని, ఓవర్ స్పీడ్ వెళ్లకుండా జాగ్రత్తగా వాహనం నడిపితే దాదాపు 50శాతం రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని అభిప్రాయపడ్డారు. అదే విదంగా సెల్ ఫోన్ నడుపుతూ వాహనాలను డ్రైవింగ్ చేయరాదని, సీట్ బెల్ట్ ధరిస్తే ఆక్సిడెంట్ సమయంలో ప్రాణాలను నిలిచే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా మార్చేందుకు వీటిని ఆచరణ చేస్తే చాలని వీటితోనే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రయాణ సమయంలో ట్రాఫిక్ రూల్స్ పాటిస్తు జాగ్రత్తగా ప్రమాద నివారణ చర్యలు తీసుకుంటే రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పడతాయని తెలిపారు. ప్రతి ఒక్కరు బాధ్యత గా ఉంటూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ప్రాణాలను నిలుపుకోవలని, ముఖ్యంగా డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్, రోడ్డు నియమ నిబందనలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సూర్యాపేట జిల్లాకు రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ ప్రాణాలకు కాపాడాలని సంకల్పం చేసుకోవాలని పిలుపునిచ్చారు. భద్రతగా గమ్యస్థానాలకు చేరడమే అరైవ్ అలైవ్ లక్ష్యం -- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ రోడ్డు ప్రయాణ సమయంలో భద్రతగా గమ్య స్థానాలకు చేరుకోవాడమే అరైవ్ -- అలైవ్ లక్ష్యమని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. జిల్లాలో దాదాపు 200కిలోమీటర్ల మేర జాతీయ రహదారులు, 3600కిలో మీటర్ల మేరకు గ్రామీణ రోడ్లు విస్తరించి ఉన్నాయని, ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకునేల సూర్యాపేట జిల్లాలో రోడ్డు భద్రతపై వివిధ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదలతో అనేక మంది చనిపోతున్నారని 2023 సంవత్సరంలో 257 మంది, 2024 లో 278 మంది, 2025లో 230మంది, 2026 ఏప్రిల్ వరకు 78 మంది రోడ్డు ప్రమాదాల్లో మరణించినట్లు తెలిపారు. ఈ క్రమంలో రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రోడ్ సేఫ్టీ పై ప్రత్యేక శ్రద్ద తీసుకుంటున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి కోల్పోతే కుటుంబం అంత రోడ్డు మీద పడుతుందని కావున రోడ్డు ప్రయాణ సమయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. జిల్లా స్థాయిలో డిస్ట్రిక్ రోడ్డు సేఫ్టీ కమిటీ, మండల స్థాయిలవ మండల రోడ్ సేఫ్టీ కమిటీ ఏర్పాటు చేసుకొని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, జిల్లా వ్యాప్తంగా 45 బ్లాక్ స్పాట్ లను గుర్తించి ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామాలలోని రోడ్ల పై లోపాలను గుర్తిస్తే ప్రతి ఒక్కరూ భాధ్యతగా వాటి సమాచారం అందించాలని కోరారు. సిట్ బెల్ట్, హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయకూడదని గ్రామాలలో తీర్మానం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అరైవ్ -- అలైవ్ అద్భుతమైన కార్యక్రమం -- కోదాడ శాసన సభ్యురాలు ఉత్తం పద్మావతి

జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాద గణాంకాలు పరిశీలిస్తే ఆవేదన కలుగుతుందని, అరైవ్ అలైవ్ అనే రోడ్డు భద్రత కార్యక్రమం అద్భుతమైనదని దీని ద్వారా ప్రజలు మరింత చైతన్యమంత అవుతున్నారని కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి అన్నారు. ఇలాంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన రాష్ట్ర పోలీస్ శాఖ కు అభినందనలు తెలియజేస్తున్నారని తెలిపారు. అరైవ్ అలైవ్ అనేది ఒక పదం కాదు ఇది ఒక మహా ఉద్యమం అన్నారు. వాహనదారులు ప్రజలు యువత ప్రతి ఒక్కరూ ప్రయాణ సమయంలో రహదారి నియమాలు పాటించాలని పోలీసు వారి సూచనలు పాటించాలని ట్రాఫిక్ నియమయ నిబంధనలు పాటించాలని కోరారు. ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారానే రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని ప్రమాదం మరణాలను నివారించవచ్చని తెలిపారు. ప్రమాద సంఘటనలు జరిగినప్పుడు అక్కడ ఉన్న ప్రజలు స్పందించి క్షతగాత్రులకు సహకారాలు అందించాలని త్వరితగతిన ఆసుపత్రులకు తరలించాలని తెలిపారు.

రోడ్డు భద్రత పై విస్తృత కార్యక్రమాలు -- ఎస్పీ కె. నరసింహ మాట్లాడుతూ

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు రోడ్డు భద్రత నియమాల పట్ల విస్తృత అవగాహన కల్పిస్తున్నామని జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. అరైవ్ అలైవ్ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా ఇతర శాఖలతో సమన్వయంగా పనిచేస్తూ ముందుకు పోతున్నామన్నారు. దేశంలో ప్రతి సంవత్సరం నాలుగు లక్షల పైగా రోడ్డు ప్రమాదాల సంభవిస్తున్నాయని, సూర్యాపేట జిల్లాలో గత సంవత్సరం 600 పైగా రోడ్డు ప్రమాదాలు సంభవించగా 230 మంది ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. రోడ్డు ప్రమాద సమయంలో ప్రమాదాలు సంభవించకుండా ప్రతి ఒక్కరు సురక్షితంగా గమ్యం చేరడం లక్ష్యంగా పోలీస్ శాఖ కృషి చేస్తుందని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారానే రోడ్డు ప్రమాదాలను నివారించడం సాధ్యమైతుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రమాద సంఘటనలో బాధితులకు సహాయ సహకారాలు అందించాలని అలాంటివారిని రహదారి హీరోగా గుర్తించి ప్రోత్సాహం అందించడం జరుగుతుందన్నారు.

రోడ్డు భద్రతపై గ్రామాలు, మహిళా సంఘాలు తీర్మాన పత్రాలను అధికారులు అందించారు.

అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాల ద్వారా గ్రామాలలో ప్రజలు, మహిళా సంఘాలు చైతన్యవంతం అవుతున్నాయి, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ గ్రామాల సర్పంచులు వివిధ గ్రామాలకు చెందిన మహిళా సంఘాలు రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తగా వాహనాలు నడుపుతామని, మా కుటుంబ సభ్యులు, మా గ్రామ ప్రజలు హెల్మెట్ సీట్ బెల్ట్ దరిస్తారని తీర్మానాలు చేసి తీర్మాన పత్రాలను జిల్లా అధికారులకు అందించారు.

రోడ్డు ప్రమాద ఘటనలో సహాయ సహకారాలు అందించిన వ్యక్తికి సన్మానం. చివ్వెంల మండల పరిధి జాతీయ రహదారి 65 ఏచర్ల ముత్యాలమ్మ గుడి వద్ద ఏసీ డీసీఎం, టాటా ఏసీ రోడ్డు ప్రమాదం సంభవించగా సంఘటనలు క్షతగాత్రులకు సహాయ సహకారాలు అందించి 108 కి, పోలీసు వారికి వేగంగా సమాచారం అందించిన వాళ్లభాపురం గ్రామానికి చెందిన రవీందర్ అనే వ్యక్తిని ఈ సందర్భంగా అధికారులు సన్మానించారు. రోడ్డు ప్రమాద సంఘటనల్లో స్పందించి సహకారాలు అందించే వారిని రహదారి హీరోగా కీర్తించడం జరుగుతుంది. ఆకట్టుకున్న పోలీసు కళాబృందం నాటకం ప్రదర్శన. ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో నిర్వహించిన భూలోకం, యమలోకం అనే నాటక ప్రదర్శన ఆకట్టుకున్నది. రోడ్డు ప్రమాదాలకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఈ నాటక ప్రదర్శన నందు వివరించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా కార్యక్రమం గురించి నాటక ప్రదర్శన ద్వారా వివరించారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపిన మద్యం మత్తులో వాహనాలు నడిపిన జరిగే ప్రాణప్రాయం గురించి ప్రదర్శనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రజలకు మీడియా ప్రతినిధులకు హెల్మెట్స్ ను అందించి ప్రయాణ సమయంలో హెల్మెట్ ధరించి ప్రయాణించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జైళ్ల శాఖ డిఐజి శ్రీనివాసరావు, అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి, ఆర్టీసీ డిఎం సునీత, ఆర్టీవో జయప్రకాశ్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్, సూర్యాపేట కోదాడ తిరుమలగిరి నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, మున్సిపల్ కమిషనర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపడుచులకు అండగా కళ్యాణలక్ష్మీ

## -అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ఏప్రిల్ 17 (భారతశక్తి): పేదింటి ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మీ, సాధిముబారక్ ఉన్నదని పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో మండలంలోని 14 పంచాయితీలకు సంబంధించి 69 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, సాధిముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ప్రజా ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ధనిక రాష్ట్రాన్ని అందినకాడికి దోచుకొని అప్పుల కుప్పగా మార్చారని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో వాటిని అధిగమిస్తూ సంక్షేమ పథకాలకు నిధులు మంజూరు చేస్తున్నారని కొనియాడారు. అనంతరం అంగన్వాడీ టీచర్ల కు అన్ని ఫీచర్ల తో కూడిన స్మార్ట్ ఫోన్లు అందించారు. అంగన్వాడీ లకు సంబంధించిన సమగ్ర సమాచారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల యాప్ లల్లో నమోదు చేయాలని సూచించారు. త్వరలో అంగన్వాడీ టీచర్ల పోస్టులకు సంబంధించి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు అందరూ కలిసి ఎమ్మెల్యే పాయంను శాలువా తో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో



మండలంలోని గ్రామ పంచాయితీ సర్పంచులు, ఉప సర్పంచులు, తహశీల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు, సిఐ నాగబాబు, సిడిపిఓ జయలక్ష్మి, రెవెన్యూ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ మండల,పట్టణ అధ్యక్షులు పిరినాకి నవీన్, శివసైదులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం...రైతుల ప్రభుత్వం

## ఎండ్లపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ - కొప్పుల వేణారెడ్డి

సూర్యాపేట(భారత శక్తి జిల్లా ప్రతినిధి)ఏప్రిల్ 17:

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం,రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకునే ప్రభుత్వం అని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి తెలిపారు. శుక్రవారం సూర్యాపేట మండలం ఎండ్లపల్లి గ్రామంలో సర్పంచ్ తాటిపాముల సుధీర్ గ్రామ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో నాటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఐకెపి లను ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. తేమయంత్రాలు, ప్యాడి క్లీనర్లు, కాంటాలు, టార్పాలిన్లు, గన్ని బ్యాగులు కొరత లేకుండా చూడాలి అని సెంటర్ నిర్వాహకులకు ఆదేశించారు. సన్నరకం ధాన్యానికి అదనంగా క్వింటాలుకు రూ 500 బోనస్ ధాన్యాన్ని ఆరబెట్టి తేమశాతం తక్కువగా ఉండేవిధంగా తూర్పారబెట్టి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామన్నారు. గ్రేడ్-ఏ ధాన్యానికి రూ. 2389, సాధారణ రకం ధాన్యానికి రూ. 2369 మద్దతు ధర పొందాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలి అని తెలిపారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా ప్రభుత్వం అనుమతి ఇచ్చిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాలకే విక్రయించాలన్నారు. రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యవసాయ అధికారుల వద్ద ఉన్న వరి కోతల వివరాల ఆధారంగా రైతుల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్లేలా ప్రణాళిక చేసుకోవాలని



సూచించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాటిపాముల సుధీర్, ఉప సర్పంచ్ ఉయ్యాల ఆదినారాయణ, పాలకవర్గ సభ్యులు, డిసిసి వైస్ ప్రెసిడెంట్ కుంట్ల వెంకట్ నాగిరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ తిరుమలరావు, అబ్దుల్ కరీం, పట్టణ ఉపాధ్యక్షుడు బైరు నాగరాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఏలుగూరి వీరయ్య, కొడకండ్ల ఉపేందర్ రెడ్డి, పిండిగా విజయ్, గార్లపాటి వెంకట్ రెడ్డి, రావర్తి నాగరాజు, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గం అధ్యక్షులు బంధం విష్ణు నాని, గ్రామ పెద్దలు, రైతులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వానకాలం పంటల సాగుకు సన్నద్ధం కావాలి :

## జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి

కరీంనగర్ ప్రతినిధి, ఏప్రిల్ 17(భారత శక్తి):వానకాలం (ఖరీఫ్) పంటల సాగుకు కార్యాచరణ ప్రణాళికపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. గురువారం కరీంనగర్ ఏడీఏ కార్యాలయంలో జిల్లా వ్యవసాయ అధికారి బ్యాగ్యలక్ష్మి ఉద్యోగులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వానకాలం సీజన్ ప్రారంభానికి ముందే రైతులకు అవసరమైన సాంకేతిక మార్గదర్శకాలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.



రైతు రిజిస్ట్రీ

భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం అమలు చేసే అన్ని సంక్షేమ పథకాలు, సబ్సిడీలు, వంటి సేవలు ఫార్మర్ రిజిస్ట్రీకి తప్పనిసరి అనుసంధానమై ఉంటాయని, ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తి చేసుకోవడం తప్పనిసరి స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలో ఎటువంటి లోపాలు లేకుండా ఎ ఇ వోలు గ్రామ స్థాయిలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని 100% పూర్తి చేయాలని ఆదేశించారు. స్థానికంగా లేని రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ సమీప మీ(మీ సేవ)కేంద్రాల్లో నమోదు చేసుకొనే అవకాశం ఉందని తెలిపారు. ఈ అవకాశాన్ని ఎ ఇ ఓ మెసేజ్ ద్వారా రైతులకు తెలియజేయాలని సూచించారు. వచ్చే నెలలోపు ఈ ప్రక్రియ 100% పూర్తి కావాలని ఏ ఈ వో లకు ఆదేశాలు జారీ చేశారు.

Digital Crop Booking (e-Crop) కార్యక్రమాన్ని సమయానికి పూర్తి చేయాలని, ప్రతి రైతు పంట వివరాలు ఖచ్చితంగా నమోదు చేయడం ద్వారా భవిష్యత్తులో నష్టపరిహారం, ఇతర ప్రయోజనాలు సులభంగా అందుతాయని తెలిపారు. అందుకుగాను ఎ ఇ ఓ, డీసీ ఎస్ వాలంటీర్స్ సమన్వయంతో పనిచేసి 100% డిజిటల్ క్రాప్ బుకింగ్ పూర్తి చేయాలని సూచించారు.

పంటల మార్పిడి

ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొంటూ, ముఖ్యంగా పప్పు ధాన్యాలు, చిరు ధాన్యాలు ,నూనె గింజలు సాగు చేసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రతి రెవెన్యూ గ్రామంలో ముగ్గురు సాయిల్ వాలంటీర్లను గుర్తించి, వారికి మట్టి పరీక్షలు, మట్టి ఆరోగ్యం, సమతుల ఎరువుల వినియోగంపై శిక్షణ ఇవ్వడానికి చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. దీంతో రైతుల సిఫారసు మేరకు ఎరువులు వాడి పంటల ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు దిగుబడులను పెంచుకోవచ్చని తెలిపారు.

రైతులు తమ మొబైల్ నంబర్ల ను వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద తప్పనిసరిగా అప్డేట్ చేసుకోవాలని యూరియా యాప్ , ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, వ్యవసాయ సలహాలు నేరుగా రైతులకు చేరేలా చర్యలు తీసుకోవచ్చని ఆమె వివరించారు.

లికూరగాయల సాగులి ను ప్రోత్సహించేందుకు ఉద్యానవన శాఖ, వెజిటేబుల్ వాలంటీర్స్ నియమిస్తుందని సేవలు వ్యవసాయ విస్తరణ అధికారులు , వరి నుండి కూరగాయలు, ఆయిల్ ఫామ్ పంటలకు మార్పిడి చేయుటకు వారిని ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో సహాయ వ్యవసాయ సంచాలకులు రణధీర్ రెడ్డి, కరీంనగర్ అర్బన్, రూరల్ కొత్తపల్లి మండల వ్యవసాయ అధికారులు వంశీ కృష్ణ, సత్యం, సంతోష్ కుమార్ ఎఇ ఓలు పాల్గొన్నారు.

# ప్రతిభా ప్రదర్శన వేదికగా 'సాధన-2026'

సంగారెడ్డి, భారతశక్తి ప్రతినిధి, ఏప్రిల్ 17 :

లలిత, ప్రదర్శన కళల విభాగం విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించే 'సాధన-2026'ను శుక్రవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం డ్యాన్స్ స్టూడియోలో ఉత్సాహభరితంగా నిర్వహించారు. హైదరాబాదులోని స్కూల్ ఆఫ్ హ్యూమాని టీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని లలిత, ప్రదర్శన కళల విభాగం అధ్యాపకులు కర్ణాటక సంగీతం, భరతనాట్యం, కూచిపూడి, థియేటర్, లలిత కళలలోని మైనర్, ఓపెన్ ఎలెక్టివ్ కోర్సులలో చేరిన విద్యార్థుల ప్రతిభను పరీక్షించారు. సెమిస్టర్ చివరి ప్రాక్టికల్ పరీక్షలలో భాగంగా, విద్యార్థులు తమ అభ్యాసాన్ని, కళాత్మక ఎదుగుదలను ప్రతిబింబించేలా ఆకట్టుకునే ప్రదర్శనలు ఇచ్చారు. ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, కూచిపూడి, భరతనాట్యం, థియేటర్ ఆర్ట్స్ విభాగాల నుంచి పాల్గొన్నవారు తమ అకడమిక్ మూల్యాంకనంలో భాగంగా అద్భుతమైన వేదిక ప్రదర్శనలు ఇచ్చారు. కూచిపూడి విభాగానికి డాక్టర్ వై.లలిత సింధూరి, వైష్ణవి ప్రతివాది మార్గదర్శకత్వం వహించగా, భరతనాట్యం ప్రదర్శనలకు అంజు అరవింద్ మార్గదర్శకత్వం వహించారు. నాటక కళల ప్రదర్శనలకు డాక్టర్ శ్యామ్ ప్రకాష్ నాయకత్వం వహించగా,



కర్ణాటక సంగీత విద్యార్థులకు మృదురవళి దర్భ మార్గదర్శకత్వంలో శిక్షణ ఇచ్చారు. మృదంగంపై చంద్రకాంత్, వయోలిన్ పై వాసు అందించిన ప్రత్యక్ష సంగీత సహకారంతో ఈ ప్రదర్శనలు మరింత సుసంపన్నమయ్యాయి. ఈ కార్యక్రమానికి ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభించింది. ప్రతి ప్రదర్శన దాని కళాత్మక నైపుణ్యానికి, భావ గాఢతకు విస్తృత ప్రశంసలను అందుకుంది.

# ఆలయాల అభివృద్ధితో మతసామరస్యత దైవభక్తి పెంపొందుతుంది

## అమీన్పూర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్

జిన్నారం మున్సిపల్, ఏప్రిల్17 (భారత శక్తి న్యూస్):

జిన్నారం మున్సిపల్ జిన్నారం కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి దాతలంతా ముందుకు రావాలని ఆలయాల అభివృద్ధితో మతసామరస్యత దైవభక్తితో పెంపొందుతుందని ఆయన అన్నారు. తన వంతు సహకారంగా 200 బ్యాగుల సిమెంట్ను అందజేయడం జరిగింది దేవాలయం నిర్మాణం కోసం దైవ భక్తితో ముందుకు వచ్చి నూతన ఆలయాన్ని నిర్మిస్తున్న జిన్నారం ఆలయ కమిటీ సభ్యులు నన్ను కూడా భాగస్వామి చేసినందుకు జిన్నారం గ్రామస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ కమిటీ సిబ్బంది ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నేత బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జిన్నారం జి.వెంకటేష్ గౌడ్, భోజిరెడ్డి, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి, తోట నర్సింగ్ రావు, ఏర్పుల లింగం, మోహన్, శ్రీనివాస్ గౌడ్, నిఖిల్ గౌడ్, దుర్గేష్, శేఖర్, దుర్గయ్య, భాస్కర్ తదితరులు పాల్గొని ఘనంగా సన్మానించడం జరిగింది.



# రాష్ట్రంలో మాదిగల జనాభా ప్రకారం 11% ఎస్సీ రిజర్వేషన్ల వాట ఇవ్వాలి

## స్వార్థపరుల మాట విని మా వాటా తగ్గిస్తే రేవంత్ రెడ్డిని గద్దె దించుదాం

## శ్రీయాతాకులరాజన్న మాదిగ, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు

సూర్యాపేట(భారత శక్తి జిల్లా ప్రతినిధి)ఏప్రిల్ 17:తెలంగాణ రాష్ట్రంలో మాదిగల సంఖ్య ను దృష్టిలో పెట్టుకొని రిజర్వేషన్ల సంఖ్యను పెంచి అమలు చేయాలని లేని పక్షంలో రేవంత్ రెడ్డి ని గద్దె దించుతామని ఎంఎస్పి సూర్యపేట జిల్లా అధ్యక్షుడు యాతాకుల రాజన్న మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం సూర్యపేట జిల్లా కేంద్రంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవన్ జమ్మిగడ్డలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా కన్వీనర్ ఏపూరి రాజు మాదిగ తో కలిసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర తెలంగాణ రాష్ట్రంలో జనాభా కులగనన లో మాదిగలు 10.3% ఉన్నారని లెక్కలు తేల్చింది..ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేసే ప్రక్రియలో మాదిగల జనాభా ప్రాతిపదికన మాదిగల వాటా 11% రావాలని ఆనాడే సామాజిక పరివర్తలు సామాజిక పరివర్తకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. అయినా కొంతమంది జాతి ద్రోహులు స్వార్థపరుల మాట విని మా వాటా తగ్గిస్తే ఊరుకునేది లేదని రాబోయే రోజుల్లో ప్రజాస్వామ్య బద్ధంగా తప్పదని హెచ్చరించారు మా వాటా 11 శాతాన్ని వెంటనే ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి బొజ్జ సైదులు మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు ములకలపల్లి రవి మాదిగ,ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజుఎంఎస్పి మునగాల మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను, కొండపల్లి సూర్యప్రకాష్, ఎమ్మార్పీఎస్ అనంతగిరి మండల అధ్యక్షులు ఆకారపు కొండలు, ఎమ్మెస్ పి అనంతగిరి మండల అధ్యక్షులు పందింటి నవీన్ కుమార్,ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్



ఎమ్మార్పీఎస్ పట్టణ నాయకులు మండి కత్తి గోపీచంద్ మాదిగ, చందుపట్ల జనార్ధన్ మాదిగ రాజేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల శ్రమను దోచుకుంటున్న షాపింగ్ మాల్స్

మణుగూరు, ఏప్రిల్ 17 (భారతశక్తి): మండల పరిధిలో ఉన్న వస్త్ర, కిరాణా, పెట్రోల్ బంకులు తో పాటు వివిధ వ్యాపార రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు శ్రమ దోపిడికి పాల్పడుతున్నారని రేణుక అక్షర మహిళ మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ ఆరోపించారు. శుక్రవారం కార్మిక శాఖ అధికారికి కార్మికులు షాపింగ్ మాల్స్ లో ఎదుర్కొంటున్నా సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ వ్యాపార రంగాలలో పని చేస్తున్న మహిళ కార్మికులకు చట్ట ప్రకారం జీతాలు ఇవ్వక పోవడంతో పాటు పని గంటలు పెంచి వారి యొక్క శ్రమను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వివిధ షాపుల్లో పనిచేస్తున్న మహిళలు సుమారు 12 గంటల పైగా నిలబడే పనిచేయడం వల్ల ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారన్నారు. ఉదయం 9 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు పని చేయించుకుంటూ కేవలం నెలకు రూ. 7 వేలు నుండి రూ. 8 వేలు వరకు మాత్రమే జీతాలు ఇస్తూన్నారని మండిపడ్డారు. వారి యొక్క ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకుని షాపింగ్ మాల్స్ వాళ్ళు గల్లా పెట్టెలు నింపుకుంటున్నారన్నారు. కార్మిక శాఖ అధికారి మణుగూరు షాపింగ్ మాల్స్ లో పని చేస్తున్న వర్కర్లు శ్రమ దోపిడీకి గురికాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల షాపింగ్ మాల్స్ లో చేస్తున్న వర్కర్ల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని హెచ్చరించారు.



# ఉద్యోగ, గెజెటెడ్ అధికారుల పెన్షనర్ల సమస్యలపై ప్రదర్శన

భూపాలపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 17 (భారత శక్తి): భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఐడిఓసి,

తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ గెజిటెడ్ అధికారుల ఉపాధ్యాయుల కార్మిక మరియు పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు ఈరోజు జిల్లా లో మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ముందుగా ఈరోజు ఉదయం నుండి నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై మధ్యాహ్న భోజన విరామ సమయంలో కార్యాలయావరణలో నిరసన ప్రదర్శన చేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ బూరుగు రవికుమార్ గారు మాట్లాడుతూ 30 నెలలు దాటినా ఇంతవరకు పీఆర్సీ ఇవ్వలేదని, ఉద్యోగులకు ఎంప్లేయ్స్ హెల్త్ స్కీంను వెంటనే మంజూరు చేయాలని, నెలకు 1500 కోట్ల రూపాయలు ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్

జేఏసీ కన్వీనర్ శ్రీమతి విజయలక్ష్మి మాట్లాడుతూ ఓపీఎస్ బదులు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు ఆర్ శుభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులకి రావలసిన ఆర్థిక ప్రయోజనాలన్నీ కూడా ఎంతో కాలం నుండి పెండింగ్లో ఉన్నాయని వీటన్నిటిని తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు, డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గారు మాట్లాడుతా ఉపాధ్యాయ ఉద్యోగులకు రావాల్సిన పిఆర్సి రిపోర్టులు వెంటనే తెప్పించుకొని జూన్ రెండవ తేదీ నుండి అమలు చేయాలని కోరారు. సీపీఎస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దిల్షాద్ మాట్లాడుతూ ఎంతోకాలంగా సిపిఎస్ రద్దు కొరకు ఎదురుచూస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు వెంటనే పాత పెన్షన్ అమలు చేయాలని కోరారు. జిల్లా రెవిన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రామ్మోహన్ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను వెంటనే విడుదల చేయాలని కోరారు. పెన్షనర్లకు సంబంధించిన పెన్షనరీ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని పెన్షనర్ల సంఘ నాయకులు ఐలయ్య గారు డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు ఇవ్వాల్సిన హెల్త్ కార్డులను వెంటనే అమలు జరపాలని మధుసూదన్, శ్రీనివాస్ గారు కోరారు. నేడు ఉపాధ్యాయ ఉద్యోగులు ఎంతో కాలంగా తమ పిఎఫ్ అకౌంట్లలో దాచుకున్న సొమ్ము కూడా ఇవ్వకుండా సంవత్సరాలు కాలయాపన చేస్తున్నారని ఇది సరైనది కాదని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఖజానాలో ఉపాధ్యాయ ఉద్యోగులకు పెన్షనర్లకు సంబంధించిన బిల్లులు దాదాపు పది పదివేల కోట్లకు పైగా పెండింగ్లో ఉన్నాయని వీటన్నింటినీ ఏక మొత్తంలో చెల్లించాలని టీఎంగోస్ జిల్లా కార్యదర్శి దశరథరామరావు, టీజీఓ కార్యదర్శి సునీల్ గారు డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కూడా మొదటి తారీకున వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వీటితోపాటు 64 డిమాండ్లు ప్రభుత్వానికి ఇచ్చిన మెమొరండంలో ఉన్నాయని వాటిని కూడా వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సభ్య సంఘాల నాయకులు జిల్లా అధికారుల పక్షాన ఐజూా , టీఎస్ యుటిఎఫ్ నుండి జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క తిరుపతి , పిఆర్టియు టీఎస్ నుండి కిరణ్కుమార్ పిఆర్టియు టీజీ నుండి శ్రీనివాస్ సిపిఎస్ నుండి భార్గవ్ ట్రెస్సా నుండి శ్రీనివాస్,అహ్మద్ , టిజిఓ పక్షాన డీఆర్ మధుసూదన్, శ్రీనివాసరావు , డ్రైవర్ల సంఘం నుండి శ్రీనివాస్ గెజిటెడ్ హెడ్ మాస్టర్స్ పక్షాన రవీందర్ రెడ్డి పెన్షనర్ల సంఘం నుండి సింగ్ , నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నుండి శంకర్, విజయ్ టీఎన్జీఓ మహిళా ప్రతినిధులు, శ్రీదేవి, సరోజ రాణి ,ఉష, టీఎన్జీఓ నుండి షఫీసర్కార్ సురేందర్ రెడ్డి వంశీ మురళీధర్ రెడ్డి అన్వర్ బేగ్ రాజ్కుమార్ ప్రవీణ్ కుమార్ ఎంపీడీవోల సంఘం నుండి శ్రీనివాస్ , సేవానాయక్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి: కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 17 (భారత శక్తి ): గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తో కలిసి ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడిగడ్డ కాళేశ్వరం, అనంతరం కాటారం మండలం నస్తురుపల్లిలో రైతు భరోసా రెండో విడత నిధులు విడుదల కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఇట్టి కార్యక్రమాలకు పటిష్టమైన బందోబస్తు కేటాయించిన విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. నస్తూర్ పల్లి బహిరంగ సభకు విచ్చేసే ప్రజలకు మంచినీరు, మజ్జిగ ఏర్పాటు చేయాలన్నారు. బహిరంగ సభా స్థలి వద్ద పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని డీపీవోకు సూచించారు. ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. చేపట్టనున్న పనులను పర్యవేక్షణ చేయాలని సబ్ కలెక్టర్ కు సూచించారు. హెలి ప్యాడ్, అప్రోచ్ రోడ్డు బారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. అలాగే పబ్లిక్ మీటింగ్ వద్ద సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని పిఆర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పార్కింగ్ ప్రాంతాల్లో లైటింగ్, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలన్నారు. అత్యవసర వైద్య సేవలు అందించేందుకు అత్యవసర వైద్య కేంద్రాలు ఏర్పాటుతో పాటు అంబులెన్సులు సేఫ్ హౌస్ ఏర్పాటు చేయాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. అగ్నిమాపక వాహనాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కాళేశ్వర దేవాలయాన్ని విద్యుద్దీకరణ చేయాలని ఈఓను ఆదేశించారు. ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు వారి కేటాయించిన విధులపై ధ్రువీకరణ నివేదిక అందజేయాలని తెలిపారు. సీఎం పర్యటనకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ నెల 19, 20 తేదీలలో ఇసుక లారీలకు అనుమతి ఇవ్వొద్దని, మూసివేయాలని ఆయన తెలిపారు. విధులు నిర్వహించు సిబ్బందికి గుర్తింపు కార్డులు జారీ చేయాలని కలెక్టరేట్ ఏవో కు సూచించారు. అంతకుముందు కాళేశ్వరం నస్తూరి పల్లిలో సీఎం పర్యటన హెలిప్యాడ్ పనులను పరిశీలించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీవో హరికృష్ణ, కాటారం డిఎస్పి సూర్యనారాయణ అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత - సామాజిక బాధ్యత.... ప్రతి ప్రాణం విలువైందే..

## 'అరైవ్ అలైవ్' లక్ష్యంగా ముందుకు సాగాలి : తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి

?కరీంనగర్ ప్రతినిధి, ఏప్రిల్ 17(భారత శక్తి):

వాహనంపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ క్షేమంగా తమ ఇళ్లకు చేరుకోవాలనే ప్రధాన ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్, రవాణా శాఖల సమన్వయంతో 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని ఒక సామాజిక ఉద్యమంగా చేపట్టిందని తెలంగాణ డీజీపీ బి శివధర్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య కంటే రోడ్డు ప్రమాదాలే అతిపెద్ద సవాలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది రాష్ట్రంలో హత్యల వల్ల 800 మంది ప్రాణాలు కోల్పోగా, రోడ్డు ప్రమాదాల వల్ల ఏకంగా 7500 మంది మృతి చెందడం ఆందోళనకరమన్నారు.

సామాజిక ఉద్యమంగా రోడ్డు భద్రత

రోడ్డు భద్రత అనేది కేవలం పోలీస్, రవాణా శాఖల బాధ్యత మాత్రమే కాదని, వార్డు మెంబర్ నుండి ముఖ్యమంత్రి వరకు అందరూ ఇందులో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారని తెలిపారు. మొదటిసారిగా పోలీస్ శాఖ కార్యక్రమాన్ని ప్రజాపాలన - ప్రగతి ప్రణాలిక'లో చేర్చడం జరిగిందన్నారు.

వాల్మెట్ ప్రాముఖ్యత

జిల్లాలో జరుగుతున్న ప్రమాదాల్లో 70% మరణాలు ద్విచక్ర వాహనదారులవే ఉంటున్నాయి. బైక్ నడిపే వారితో పాటు వెనుక కూర్చున్న వారు కూడా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని, తప్పనిసరిగా స్ట్రిప్ పెట్టుకోవాలని సూచించారు. స్ట్రిప్ లేకపోతే ప్రమాద సమయంలో హెల్మెట్ ఎగిరిపోయి ప్రాణాపాయం సంభవిస్తుందని హెచ్చరించారు.



అపోహాలు వద్దు

హెల్మెట్ పెట్టుకుంటే వెంట్రుకలు ఊడిపోతాయనేది కేవలం అపోహ మాత్రమేనని, తనకు జుట్టు ఊడిపోవడానికి హెల్మెట్కు సంబంధం లేదని తన వ్యక్తిగత ఉదాహరణతో వివరిస్తూ నవ్వులు పూయించారు. హెల్మెట్ ధరించడం అనేది ప్యాంటుకు బెల్టు పెట్టుకున్నంత సహజంగా అలవరచుకోవాలని కోరారు.

సీట్ బెల్ట్ తప్పనిసరిలి: ఫోర్ వీలర్ వాహనాల్లో ప్రయాణించే అందరూ సీట్ బెల్ట్ ధరించాలి. సీట్ బెల్ట్ పెట్టుకుంటేనే ప్రమాద సమయంలో ఎయిర్ బ్యాగులు తెరుచుకుంటాయని, ప్రయాణికులు వాహనం వెలుపల పడకుండా రక్షణ లభిస్తుందని వివరించారు.

మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్ రూట్లో ప్రయాణించడం, ఓవర్ కాన్ఫిడెన్స్తో డ్రైవింగ్ చేయడం వంటి కారణాల వల్ల ఎన్నో కుటుంబాలు పెద్ద దిక్కును కోల్పోయి వీధిన పడుతున్నాయనీ వివరించారు.

డిఫెన్సివ్ డ్రైవింగ్: వాహనదారులు ఎల్లప్పుడూ పరిసరాలను గమనిస్తూ 'డిఫెన్సివ్ డ్రైవింగ్' చేయాలని, ముఖ్యంగా స్కూళ్లు, గ్రామాల జంక్షన్ల వద్ద వేగాన్ని తగ్గించాలని సూచించారు. పాదాచారులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, ఎల్లప్పుడూ వాహనాలు వచ్చే ఎదురు దిశలో నడవాలని తెలిపారు. చివరగా, మైనర్లకు వాహనాలు ఇచ్చి వారి ప్రాణాలతో చెలగాటం ఆడవద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. లైసెన్స్ వచ్చిన తర్వాతే పిల్లలకు వాహనాలు ఇవ్వాలని, విద్యార్థులు బైకుల కోసం తల్లిదండ్రులపై ఒత్తిడి తేవద్దని కోరారు. 'అరైవ్ అలైవ్' సందేశాన్ని గ్రామ గ్రామానికి తీసుకువెళ్లి రోడ్డు ప్రమాద రహిత తెలంగాణను నిర్మిద్దామని పిలుపునిచ్చారు.

అరైవ్ - అలైవ్ కి సంబందించిన స్కై బెలూన్, పోస్టర్, అరైవ్ - అలైవ్ పాట సీడీని డిజిపి ఆవిష్కరించారు. కరీంనగర్ పోలీసుల తరుపున ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సందర్శించి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేసారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు శ్రద్ధ వహించాలి

జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలనా - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అరైవ్ - అలైవ్ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న రహవీర్ ,రోడ్డు ప్రమాద బాధితులకు ఉచిత వైద్యం , హిట్ అండ్ రన్ కేసుల్లో ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాలు ప్రజల్లో అవగాహనా కల్పించే అవసరముందన్నారు. అందుకుగాను మండల స్థాయిల్లో మరింత బలోపేతంగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తామన్నారు. కరీంనగర్ సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ అరైవ్ - అలైవ్ కార్యక్రమం అనేది తెలంగాణ రాష్ట్ర డీజీపీ బి శివధర్ రెడ్డి మానసపుత్రిక అన్నారు. గత డిసెంబర్ నెలలో ప్రారంభమైన ఈ కార్యక్రమం జనవరి , ఫిబ్రవరి, మార్చి నెలలో మూడు దశల్లో విజయవంతంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కేవలం కరీంనగర్ లో ఇప్పటివరకు 600 వరకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అన్ని రకాల వాహన డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు , సీపీఆర్, ఫస్ట్ ఎయిడ్ డ్రిల్ పై శిక్షణ అందించామన్నారు. అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను హాట్ స్పాట్ లుగా గుర్తించి ఇతర శాఖల సమన్వయంతో ముందస్తు నివారణ చర్యలు చేపట్టామన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ మూడు నెలల్లో 16 శాతం రోడ్డు ప్రమాద మరణాలు తగ్గించగలిగామన్నారు. మరింత శ్రమించి ప్రజల్లో చైతన్యం కలిగేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు అశ్విని, డి ఎం హెచ్ ఓ వెంకటరమణ , ఎం వి ఐ చక్రవర్తి , ట్రైనీ ఐపీఎస్ సోహం సునీల్, అడిషనల్ డీసీపీ వెంకటరమణ, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సందీప్ కిషన్ హీరోగా పవర్‌పేట



**టాకీస్:** 'పవర్ పేట'సినిమాపై గురువారం అధికారిక ప్రకటన వెలువడింది. సందీప్ కిషన్ హీరోగా ఈ చిత్రం తెరకెక్కనుంది. సందీప్ యాక్టింగ్ కెరీర్‌కు 16 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ కొత్త సినిమా పోస్టర్‌ను టీమ్ విడుదల చేసింది. చెస్ బోర్డుపై రక్తపు మరకలు, ఎర్ర గులాబీతో డిజైన్ చేసిన పోస్టర్ సినిమాపై ఆసక్తి రేకెత్తించేలా ఉంది. ప్రేమ, గౌరవం, రాజకీయం ప్రధానాంశాలుగా ఈ సినిమా తెరకెక్కనున్నట్లు అర్థమవుతోంది. కృష్ణచైతన్య దర్శకత్వం వహించే ఈ చిత్రానికి మణిశర్మ మ్యూజిక్ డైరెక్టర్. 70ఎంఎం ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి నిర్మిస్తున్నారు. హీరోయిన్, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలోనే వెల్లడించనున్నారు. ఓ ప్రియా ప్రియా, చిన్నదాన నీకోసం (ఇష్క్), గుండెజారి గల్లంతయ్యిందే తదితర హిట్ పాటలను రాసిన కృష్ణ చైతన్య 'రౌడీ ఫెలో'తో దర్శకుడిగా మారిన సంగతి తెలిసిందే. తర్వాత 'ఛల్ మోహన్ రంగ', 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' తెరకెక్కించారు. ఎప్పటినుంచో 'పవర్ పేట'పై చర్చ నడుస్తోంది. చైతన్య ముందుగా ఈ సినిమాని నితిన్‌తో తెరకెక్కిస్తున్నట్లు గతంలో వార్తలొచ్చాయి. కానీ, అది కార్యరూపం దాల్చలేదు. ఈ క్రమంలో విశ్వక్‌సేన్ పేరు తెర పైకి వచ్చింది. దానిపైనా స్పష్టత రాకపోవడంతో.. సందీప్ కిషన్‌తో చేయనున్నారంటూ ఇటీవల ప్రచారం జరిగింది.

## స్వయంభూ నుంచి రారా ధీవర పాట ప్రోమో విడుదల




**టాకీస్:** టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ సిద్దార్థ్ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న పీరియడ్ యాక్షన్ డ్రామా 'స్వయంభూ'. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన రాగా, ఇప్పుడు ఈ చిత్రం మ్యూజికల్ ప్రయాణాన్ని ప్రారంభించేందుకు సిద్ధమైంది చిత్రయూనిట్. ఇందులో భాగంగా ఈ సినిమాలోని మొదటి పాట 'రా రా ధీవర' పాటకి సంబంధించిన ప్రోమోను విడుదల చేసింది. దీనికి సంబంధించిన ఫుల్ పాటను ఈరోజు సాయంత్రం 6.03 గంటలకు విడుదల చేయబోతున్నట్లు తెలిపింది. ఒక యోధుడి స్ఫూర్తిని చాటిచెప్పే విధంగా సాగే ఈ గీతం ప్రేక్షకులను ఆకట్టుకోనుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో పిక్సెల్ స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో నిఖిల్ సరసన సంయుక్త మీనన్, నభా నటేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు.

# సినిమా

# రుక్మిణి వసంత్ క్రేజీ లైనప్..

## మరో స్టార్ హీరోతో 'బంపర్ ఆఫర్'!



టాకీస్: కన్నడ బ్యూటీ రుక్మిణి వసంత్ తన నేచురల్ యాక్టింగ్‌తో ఇప్పుడు సౌత్ ఫిల్మ్ ఇండస్ట్రీని ఏలేస్తోంది. రిషబ్ శెట్టి ప్రతిష్టాత్మక చిత్రం 'కాంతార: చాప్టర్ 1' లో కనకవతిగా పవర్‌ఫుల్ రోల్ దక్కించుకున్న ఈ భామకు ఇప్పుడు భాషతో సంబంధం లేకుండా ఆఫర్లు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా కోలీవుడ్ స్టార్ హీరో సరసన నటించే గోల్డెన్ ఛాన్స్ ఈమెకు దక్కింది.'లబ్బర్ పందు' సినిమాతో సెన్సేషన్ క్రియేట్ చేసిన దర్శకుడు తమిళరస పచ్చముత్తు, తన తదుపరి చిత్రాన్ని ధనుష్‌తో తెరకెక్కించబోతున్నారు. ధనుష్ కెరీర్‌లో 57వ చిత్రంగా రాబోతున్న ఈ సినిమాలో రుక్మిణి వసంత్‌ను హీరోయిన్‌గా ఖరారు చేశారు. గతంలో ఆమె కోలీవుడ్‌లో చేసిన 'ఏస్' (విజయ్ సేతుపతి సరసన), 'మదరాసి' (శివకార్తికేయన్ సరసన) చిత్రాలు ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. కానీ, ఈ ధనుష్ ప్రాజెక్ట్ ఆమెకు కోలీవుడ్‌లో గ్రాండ్ బ్రేక్ ఇస్తుందని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. కేవలం తమిళంలోనే కాదు, అన్ని ప్రధాన భాషల్లోనూ.. ఎన్టీఆర్, యష్, ధనుష్ వంటి స్టార్ హీరోల సినిమాల్లో అవకాశాలు అందుకోవడంతో రుక్మిణి వసంత్ కెరీర్ ఇప్పుడు టాప్ గేర్‌లోకి వెళ్ళిపోయింది. ఈ సినిమాలన్నీ ఒకదాని తర్వాత ఒకటి విడుదలయ్యే 2026-27 సంవత్సరాల్లో రుక్మిణి సౌత్ ఇండియాలో నంబర్ వన్ హీరోయిన్‌గా మారినా ఆశ్చర్యపోనక్కర్లేదు.

## సాయి పల్లవి బాలీవుడ్ ఎంట్రీ.. ఏక్‌దిన్

**టాకీస్:** స్టార్ బ్యూటీ సాయి పల్లవి బాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న చిత్రం 'ఏక్ దిన్'. అమీర్ ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ సినిమా మే 1న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ ట్రైలర్ చూస్తుంటే.. హీరోయిన్ (సాయి పల్లవి) ఇందులో ఒక అరుదైన వ్యాధితో బాధపడుతుంటుంది. అయితే తనను ప్రేమించిన హీరో (జునైద్) ఆమెతో ఒక్కరోజు అయిన ప్రేమతో గడపాలని కోరుకుంటాడు. అయితే ఆ ఒక్క రోజు వారి జీవితాలను ఎలా మార్చేసింది అనేది కథాంశం. తెలుగులో ఈ చిత్రం ఒక రోజు అనే పేరుతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమాకు సునీల్ పాండే దర్శకత్వం వహిస్తుండగా.. అమీర్ ఖాన్, మన్సూర్ ఖాన్, అపర్ణ పురోహిత్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. రామ్ సంపత్ సంగీతం అందిస్తున్నాడు. సాయి పల్లవి హిందీలో నటిస్తున్న మొదటి సినిమా కావడంతో ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి.




## కురుప్పలో త్రిషను ఒప్పించా

### దర్శకుడు ఆర్జె బాలాజీ వెల్లడి

**టాకీస్:** నటుడిగా ప్రేక్షకులకు వినోదం పంచిన ఆర్జే బాలాజీ దర్శకుడిగానూ విజయం అందుకున్న సంగతి తెలిసిందే. 'మూకుతి అమ్మన్' (అమ్మోరు తల్లి), 'వీట్ల విశేషం' తర్వాత ఆయన తెరకెక్కించిన చిత్రం 'కరుప్పు' . తెలుగు టైటిల్ 'వీరభద్రుడు' సూర్య హీరోగా నటించిన ఈ సినిమా మే 14న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న బాలాజీ.. ఈ మూవీ హీరోయిన్, సంగీత దర్శకుడి ఎంపిక గురించి ప్రత్యేకంగా మాట్లాడారు. నేను గతంలో త్రిషతో ఓ సినిమా చేయాలని అనుకున్నా. కానీ, అది సాధ్యపడలేదు. అందుకే 'కరుప్పు' కోసం సంప్రదించా. స్క్రిప్ట్ వినగానే ఆమెకు బాగా నచ్చడమే కాక, కథానాయిక పాత్రనూ ఇష్టపడటంతో నటించేందుకు ఆమె అంగీకరించారు. తన క్యారెక్టర్‌కు సంబంధించిన షూటింగ్ పూర్తయినా.. మాతో కలిసి సెట్‌కు వచ్చేవారు. 'ఆరు' తర్వాత 22 ఏళ్లకు మళ్లీ సూర్య- త్రిష కలిసి ఈ మూవీలో నటించారని పేర్కొన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ గురించి మాట్లాడుతూ.. 'మూకుతి అమ్మన్' విడుదలయ్యాక నేను, ఏఆర్ రెహమాన్ మీట్ అయ్యాం. ఆ సమయంలోనే మేం కలిసి వర్క్ చేయాలని అనుకున్నాం. కొన్నాళ్ల విరామం తర్వాత 'కరుప్పు' కోసం ఆయన్ను కలిశా. వ్యక్తిగత కారణాల





వల్ల ఈ సినిమాకి పని చేయలేకపోయారు. 'ఈ చిత్రానికి నేను పూర్తిస్థాయిలో వర్క్ చేయగలనని అనుకోవడం లేదు. పైగా సినిమా షూటింగ్ మొదలైంది. ఇప్పుడేం చేద్దాం' అని ఆయన అంటుంటే నాకు బాధ కలిగింది. అప్పటికే ఓ పాట అత్యవసరం కావడంతో.. సాయి అభ్యంకర్‌ను తీసుకున్నా' అని తెలిపారు.

## రమేశ్‌బాబు తనయుడు తెరంగేట్రం

### జయకృష్ణ హీరోగా శ్రీనివాస మంగాపురం

**టాకీస్:** మంగ లేకపోతే తిరుపతి వదిలివెళ్లే ప్రసక్తే లేదు అంటున్నాడు శ్రీను. ఎంతగానో ప్రేమించిన మంగ తనది కాదు అని తెలిసిన క్షణం శ్రీను ఏ నిర్ణయం తీసుకున్నాడో తెలియాలంటే 'శ్రీనివాస మంగాపురం' చూడాల్సిందే. సూపర్‌స్టార్ కృష్ణ మనవడు, మహేశ్‌బాబు సోదరురుడ రమేశ్ బాబు కుమారుడు జయకృష్ణ ఘట్టమనేని కథానాయకుడిగా పరిచయం అవుతున్న చిత్రమిది. రవీనా టాండన్ కుమార్తె రషా థడానీ కథానాయిక. మోహన్‌బాబు కీలక పాత్ర పోషిస్తున్నారు. అజయ్ భూపతి దర్శకుడు. అగ్ర నిర్మాత సి.అశ్వనీదత్ సమర్పణలో... చందమామ కథలు పిక్చర్స్ పతాకంపై పి.కిరణ్ నిర్మిస్తున్నారు. బుధవారం ఈ సినిమా టీజర్‌ని ప్రముఖ కథానాయకుడు మహేశ్‌బాబు సామాజిక మాధ్యమాల్లో విడుదల చేశారు. 'ఈ క్షణం ఇప్పటికిప్పుడు నీకేమనిపిస్తుంది... నేనస్సలు నీ ఫ్రెండ్ లిస్ట్‌లో ఉన్నానా?' అంటూ కథానాయకుడు అడగ్గా, టాప్ టెన్‌లో ఉంటావులే... అంటూ కథానాయిక ఇచ్చే సమాధానంతో టీజర్ మొదలవుతుంది. శ్రీను, మంగా అనే యువ జంట చుట్టూ అల్లుకున్న కథతో ఈ చిత్రం రూపొందుతున్నట్టు తెలుస్తోంది. 'అందమైన జంట, ఆకట్టుకునే ప్రేమకథ, హత్తుకునే భావోద్వేగాలు, అత్యున్నత నిర్మాణ విలువలతో తెరకెక్కుతోన్న చిత్రమిది. తిరుపతి నేపథ్యం సినిమాకి మరింత కొత్తదనాన్ని తీసుకొచ్చింద'ని సినీవర్గాలు చెప్పాయి.




Penta Reddy Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Published & Printed at Sri Muktheswara Publications, D.No. 1-173, Naidupeta,Gandhi Chowk (Post), Khammam – 507003, Telangana. Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, APTEL/2013/50962,Editor: Kesaram Penta Reddy